THE ANDHRA PATRIKA MADRAS

ఉత్తమ శైవమత గ్రంథము
పండితారాధ్యచరిత్ర
వెల రు 5 0-0 లు ప్యాకింగ్‌పోస్టేజి రూ 1-5-0
ఆంధ్ర గ్రంథమాల
పోస్టు బాక్సు 212, మదరాసు 1

ఆంధ్రపత్రిక

ఓం తత్ సత్ K T కృష్ణమూర్తి ఆచారిగారి ఓం తత్ సత్
"మేల్ మాయిల్ మందు"
మేహరోగ నివారణకు, తేజ్యము
ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మేహ తుషురోగ నివారణి నల్లమేహ ఎఱ్ఱమేహ పొడలు
కడు తిమ్మిర్లు తెలుపు ఉష్ణం మొదలగు వ్యాధులకు ఉత్తమ ఔషధము
వివరములకు: కే టి కృష్ణమూర్తిఆచారి & సన్సు,
కే,33 మేర్‌మాయిల్ పోను కాట్పాడి మాదము

Regd No M, 1118 సంపుటం 38 సంచిక 47 FOUNDER DESODHARAKA K NAGESWARA RAO శనివారం 19-5-1951 వెల 1 అణా

నూనె పరిశ్రమను జాతీయంచేసే విషయంపై పర్షియాకు బ్రిటన్ తీవ్ర హెచ్చరిక

కమ్యూనిస్టుచైనాకు కీలక పదార్థాల ఎగుమతి నిషేధం

సమితి రాజకీయసంఘ నిర్ణయం భారతప్రతినిధి తాటస్థ్యం

ఫ్లషింగ్‌మెడో, మే 17 కమ్యూనిస్టుచైనా ఉత్తరకొరియాలకు కీలకపదార్థాలను సప్లయిచేయరాదని ఐక్యరాజ్యసమితి రాజకీయసంఘం నేడు నిషేధాన్ని విధించినది తీర్మానానికి అనుకూలంగా 45 వోట్లు వచ్చినవి. 9 మంది ప్రతినిధులు తటస్థంగా ఉన్నారు ఎవ్వరూ ప్రతిఘటించలేదు

నోటింగులో ఇండియా పాల్గొనలేదు సోవియట్ యూనియన్ తూర్పుయూరప్ కమ్యూనిస్టు దేశాలు పూర్తిగా చర్చను బహిష్కరించినవి కాని యుగోస్లావియా మాత్రం పాల్గొని రాజ్యాలలో పాటుగా వోటు చేసినది ఆఫ్ఘనిస్థాన్, బర్మా తటస్థదారా, ఈజిప్టు ఇండోనీషియా పాకిస్థాన్ స్వీడన్ సిరియా ఇండియాలో పాటు తటస్థం గా ఉన్నవి

ఇండియా విమర్శ

తీర్మానంమీద తాను నోటింగులో పాల్గొనటంలేదని ప్రకటిస్తూ భారత ప్రతినిధి బి ఎన్ రావు దానికి ఈకింది కారణాన్ని తెలియజేశారు. "చైనా కొరియాలో దురాక్రమణ జరుపుతున్నదని పీబ్రవరిలో సమితి చేసిన తీర్మానానికి పర్యవసానమే ప్రస్తుత తీర్మానం పీబ్రవరి తీర్మానం కొరియా సమస్య పంటనే పరిష్కారం కాకుండా అడ్డగిస్తున్నదన్న కారణంతో దానిని ఇండియా ప్రతిఘటించినది దానికి పర్యవసానంగా వచ్చిన ఈ తీర్మానంమీద నోటింగులో ఇండియా పాల్గొనదు"

సిరియా, స్వీడన్‌లు తాము నోటింగులో పాల్గొనకపోయినా తీర్మానపు ఆదేశాలను అమలు జరపగలమని ప్రకటించినవి

రష్యా బహిష్కరణ

ప్రారంభం కాగానే సోవియట్ ప్రతినిధి మాలిక్ ఇటువంటి నిషేధాన్ని విధించే అధికారం విశ్వరాజ్య సమితి సర్వ సభ్య సభకు కానీ, రాజకీయ సంఘానికి కానీ లేవు" అని సవాలు చేశారు

"అమెరికా పాలకవర్గాలు చైనా ప్రజా ప్రభుత్వంమీద నిషేధాన్ని విధించే అవమానకరమయిన ప్రతిపాదనను సమితి మీద రుద్దాలని చూస్తున్నారు కొరియా సమస్య శాంతియుతంగా పరిష్కరించే అవకాశాలను నాశనంచేసి, అక్కడ యుద్ధాన్ని తీవ్రతరం చేయాలని వారు సంకల్పించుకున్నారు అమెరికన్ తీర్మానం యుద్ధాన్ని విపరీతంచేసి, విస్తరింపచేయటానికే ఉద్దేశించబడినదని స్పష్టపడుతున్నది అందువల్ల సోవియట్ యూనియన్ ఈ చర్చలో పాల్గొనటానికి నిరాకరిస్తున్నది" అని మాలిక్ వివరించారు

అంతర్జాతీయ భద్రతకు సంబంధించిన విషయాల్లో నిర్ణయంచేసే అధికారం సమితి సర్వ సభ్య సభకు లేదని మాలిక్ కిందటిసారి జరిగిన సమితి సమావేశంలోనే స్పష్టపరచి ఉన్నారు

మాలిక్ తరువాత తూర్పు యూరప్ ప్రతినిధులుకూడా అదేవిధంగా రాజకీయ సంఘపు అధికారాన్ని పవాలంచేస్తూ ప్రసంగించారు కార్యనిర్వహణ పద్ధతిమీద కొంతసేపు చర్చ జరిగినమీదట, చర్చ జరగవలసిందేనని అధ్యక్షుడు నిర్ణయించారు

అమెరికా వాదం

అమెరికన్ ప్రతినిధి ఎర్నెస్టు గ్రాస్ తీర్మానాన్ని సమర్థిస్తూ ఈ కింది విధంగా ప్రసంగించారు

"ఈ ఆయుధ ఎగుమతి నిషేధ తీర్మానం శాంతికోసం సమితిచేస్తున్న ప్రయత్నాలకు దోహదం చేయటానికే ఉపయోగపడగలదు దీనివల్ల, తమ స్వప్రయోజనం కొరకయినా తమ దురాక్రమణను కట్టిపెట్టాలని దురాక్రమణదారులకి తెలి వస్తుంది సమితి సభ్యులే కాక యావత్తుదేశాలూ దురాక్రమణదారులకు యుద్ధసామగ్రి పంపరాదని తీర్మానం నిర్దేశిస్తున్నది

దీని తరువాత కూడా దురాక్రమణ కొనసాగించుకుపోతే లేదంటే కమిటీ ఇంకా తీవ్ర ఆర్థిక ఆంక్షలను ప్రతిపాదించవచ్చును అయితే సమితి సామరస్యసంఘంమీద అమెరికాకు చాలా విశ్వాసం ఉన్నది"

సర్ గ్లాడ్విన్‌జెబ్ (బ్రిటన్) మాట్లాడుతూ తనవిధంగా అన్నారు "నిషేధాన్ని విధించటానికి ముందు సమితి కొంతకాలం వేచిఉండటంవల్ల సత్ఫలితములగలదు శాంతియుత పరిష్కారానికి ఆటంకం కలకుండా చూడాలని సమితి ఎంతో ప్రయత్నించింది కాని ఎదటి పక్షంలో అది కనిపించదు కాబట్టి విడివిడిగా కొన్నికొన్ని దేశాలు అమలు జరుపుతున్న నిషేధాలను అందరికీ అమలు జరిపే అవకాశం వచ్చినది"

కొలంబోలో చైనా ప్రతినిధి తీర్మానాన్ని సమర్థిస్తూ దానివల్ల ఆశించే ప్రయోజనం ఉండదన్నారు

బి ఎన్ రావ్ వివరణ

అనంతరం భారత ప్రతినిధి రావ్ తీర్మానంపట్ల ఇండియా ఎందుకు తటస్థంగా ఉన్నదో పైన చెప్పినట్లు స్పష్టపరచి, ఆ మీదట ఈ కింది విధంగా వివరించారు

"ఇప్పుడు కొందరు ప్రతినిధులు చేసిన ప్రసంగాలనుబట్టి ఈ వ్యవహారంలో సంబంధించిన కొన్ని దేశాలు అప్పటికే నిషేధాలను అమలు జరుపుతున్నట్లు కూడా స్పష్టపడుతున్నది అందువల్ల తీర్మానం ఆమోదించినంతమాత్రాన సప్లయి పరిస్థితిలో మార్పేమీ కలగబోదు కాబట్టి దీనివల్ల యుద్ధాంతం ఏమీ దగ్గరపడదు కాని దీనివల్ల మానవికమయిన ఒక అవరోధం ఏర్పడి గౌరవప్రదమయిన పరిష్కారానికి ఆటంకం ఏర్పడగలదు అందువల్ల కూడా ఇండియా దీనిని సమర్థించదు

ఈ తీర్మానం ఇండియాకు అన్వయించదు ఎందుకనగా మేము ఎవ్వరికీ యుద్ధసామగ్రి సప్లయి చేసినదేలేదు మేము ప్రస్తుతం చైనాతో జరుపుతున్న వ్యాపారమల్లా ఆహార పదార్థాలకోసం ఇతర వస్తువులను పరటా చేయటమే"

నోటింగు అయిన తరువాత అమెరికన్ ప్రతినిధి 'నిషేధాలను విధించే అధికారం సమితికిలేదు అన్న సోవియట్ ఆక్షేపణకు జవాబిస్తూ, భద్రతామండలి సోవియట్ వీటో ప్రయోగంవల్ల పని చేయలేక పోయినందువల్ల ఆ అధికారాలను సమితి తీసుకోవలసి వచ్చినదని అన్నారు అమెరికన్ ప్రతినిధి చెప్పినది తన అంశానికి జవాబుకాదని సోవియట్ ప్రతినిధి అన్నారు

ఈ తీర్మానాన్ని చర్చించే నిమిత్తం సమితి సర్వసభ్యసభ రేపు మధ్యాహ్నం 2½ గంటలకు సమావేశం కావాలని నిర్దేశించబడినది

చైనాపైదిగ్బంధనవల్ల పశ్చిమ రాజ్యాల్లో చీలికలు

వాషింగ్టన్, మే 17 "చైనా భూభాగంమీద అమెరికా నావికాదళం దిగ్బంధన ప్రయోగిస్తే దానివల్ల అట్లాంటిక్ ఒప్పందపు కట్టుబాటుకే ముప్పుతగలదు చైనా కోస్తావంట X స్తీ తిరిగి అమెరికన్ నౌకలు బ్రిటన్ నౌకలమీదనే కాల్పులు జరపటం జరిగి చివరకు అట్లాంటిక్ ఒడంబడికే భగ్నం కావచ్చును" అని ఇదివరకు జపాన్‌లో అమెరికన్ రాయబారి గాఉన్న జోసెఫ్ గ్రూ నేడు హెచ్చరించారు

"అమెరికన్ సాయుధబలాల లక్ష్యాన్ని రక్షణకు తగించాలని కొందరు (రిపబ్లికన్ సెనేటర్ టాఫ్ట్) చేస్తున్న సూచన నిరర్థకమైనది మన సాయుధబలాలను తగించటం అంటే యుద్ధాన్ని ఆహ్వానించటమే అవుతుంది మన రక్షణకార్యక్రమంలో రెండు భాగాలు ఉన్నవి ఒకటి మన సాయుధబలాలను రక్షణలకూ బలపరచుకోవటం రెండవది మిత్రదేశాలకు సహాయంచేయటం '

ఏప్రిల్ 11 వ తేదీన సెక్రెటరీ ఏ బర్టర్‌ఫ్ చేస్తూ ప్రకటించటానికి వారం వారం ముందే ఆపనిచేయటానికి తాను నిశ్చయించుకున్నట్లు ట్రూమన్ నేడిక్కడ విలేఖరుల గోష్ఠిలో తెలియజేశారు

"మార్చి 30 వ తేదీన కొరియాలోని కమ్యూనిస్టు సేనానికి మెకార్థర్ 'తుది సందేశం పంపనప్పుడే ఆయన్ను తొలగించ నిశ్చయించుకున్నాను అట్లా ప్రకటనచేయటంలో మెకార్థర్ తన అధికారాలను మీరి ప్రవర్తించారు కొరియా యుద్ధంలో కొనసాగ సేవలను ఉపయోగించాలని మెకార్థర్ అమెరికన్ ప్రజాసభ సభ్యుడు మార్టిన్‌కి వ్రాసిన లేఖ బర్టర్‌ఫ్ కారణంకాదు "అని ఆయన వివరించారు

వాషింగ్టన్ మే 18 అటం పరిశోధనలకూ, జెట్ విమాన ఇంజన్లకూ అవసరమయిన మోలిబ్డైట్ అనే పదార్థంకొరకు అమెరికా ప్రభుత్వం బ్రెజిల్‌తో ప్రదేశపులను ప్రారంభించినట్లు నిన్న ప్రభుత్వవర్గాలవారు వెల్లడించారు ఈ సంప్రదింపులు తమకు కావలసిన పరుకు లభించగలదని వారు ఆశిస్తున్నారు

దురాహ్యమైన విషమ ఫలితాలు ఏర్పడగలవని లేఖ

రాయబారాలు అవసరమని సలహా

లండన్, మే 17 అమెరికాతో జరిపిన సంప్రతింపుల పర్యవసానంగా, బ్రిటన్ ఈరోజున పర్షియా ప్రభుత్వానికి ఒక లేఖవంపినది ఆ లేఖలో "నూనెపరిశ్రమ జాతిపరంచేసే విషయంపై ఏర్పడిన తగాదాను పరిష్కరించుకునే నిమిత్తం రాయబారాలు ప్రారంభించకపోతే, మహా నష్టదాయకమైన పరిణామాలు సంభవించగలవని" పర్షియాను బ్రిటిష్ ప్రభుత్వం హెచ్చరించినది

పర్షియా ప్రధాని డాక్టర్ మహమ్మద్ ముసాదిక్‌కు అందచేయడానికిగాను ఆలేఖను నేటి సాయంకాలం టెహీరాన్‌లోని బ్రిటిష్ రాయబారి పర్ఫ్రాన్సిస్ షెప్పర్డ్‌కు పంపడమైనది బ్రిటిష్ ప్రధాని క్లిమెంటు అట్లీ విదేశాంగమంత్రి హెర్బర్ట్ మారిసన్‌తో జరిపిన సమావేశానంతరం ఈచర్య తీసుకోవడమైనది

బ్రిటన్ ఆక్షేపణ

ఆంగ్లో ఇరానియన్ సంస్థకు చెందిన కొందరి కొరిందులు కారణంగా పర్షియా ప్రధాని డాక్టర్ ముసాదిక్ పార్లమెంటు భవనంలో తలదాచుకున్నట్లు పారిస్‌లోని పర్షియా రాయబార కార్యాలయం ప్రకటించినదని ఈఆరోపణలపై బ్రిటిష్ ప్రభుత్వం పర్షియాకు తన ఆక్షేపణ తెలియపరిచినది

పర్షియా రాజకీయ కాపాదిపతి ఆశాభావం

న్యూయార్కు, మే 17: ఆంగ్లో-పర్షియన్ నూనె తగాదా త్వరలోనే పరిష్కారం కాగలదని ఆశిస్తున్నట్లు పర్షియా విదేశాంగ కార్యాలయంలోని రాజకీయశాఖ నూతన అధిపతి బాఘర్ పరస్తే నేడు ప్రకటించారు

విశ్వరాజ్య సమితిలోని పర్షియా ప్రతినిధి వర్గానికి ఆయన గత 18 మాసాలుగా సలహాదారుగా వ్యవహరిస్తున్నాడు నూతన పదవి స్వీకరించడానికి "క్వీన్ మేరీ" నౌకలో పర్షియాకు బయలుదేరుతూ ఆయన పై విధంగా చెప్పారు ఆయన ఇంకా ఇలా చెప్పారు -

"ఆంగ్లో-ఇరానియన్ నూనె సంస్థకు చెందిన సాంకేతిక విషయాలు బ్రిటన్‌కు అంగీకారంగా ఉండవచ్చు ప్రస్తుతం ఆ సంస్థలో ఉన్న నిపుణులను దేశంలో నిలిపి ఉంచాలనే మా ప్రభుత్వం కోరుతున్నది

"నూనె పరిశ్రమ విషయంలో కూడా పశ్చిమ ప్రజాస్వామ్య దేశాలకే ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుంది

'ప్రస్తుతకల్లోలస్థితిలో అమెరికాకు స్నేహరాజ్యాలు వుండితీరాలి'

రిపబ్లికన్లకు ప్రెసిడెంట్ ట్రూమన్ హెచ్చరిక

వాషింగ్టన్ మే 17 "ప్రస్తుత కల్లోల ప్రపంచంలో అమెరికాకు స్నేహితులు చాల అవసరం మిత్రులు లేకపోతే మన రక్షణ భారం మరింత కష్టతరం కావటమే కాక, ధన ప్రాణాలను ఇంకా ఎక్కువగా వెచ్చించవలసి వస్తుంది మన మిత్రులు బలంగా లేకపోతే రష్యా వారిని తనలో కలుపుకోవచ్చును అప్పుడు యుద్ధప్రమాదం ఎక్కువ కాగలదు ఆప్రమాదాన్ని అమెరికా ఒంటరిగా నిలబడి ఎదుర్కొనవలసి వస్తుంది" అని ప్రెసిడెంటు ట్రూమన్ నేడిక్కడ జాతీయ పౌరస్వత్వ మహాసభలో ప్రసంగిస్తూ హెచ్చరిక చేశారు

విదేశాలకు అమెరికా సహాయం చేస్తూనే ఉండాలని ఉద్ఘాటిస్తూ ఆయన ఈ క్రింది విధంగా అన్నారు

"మిత్రదేశాలకు చేసే సహాయాన్ని తగించటం ఎంతమాత్రమూ పొదుపు అనిపించుకోదు డబ్బుకు లోభించి మిత్రులను బలహీనంచేస, వారిని రష్యాకు బలిపెడితే తిరవాతి మన సైనికుల ప్రాణాలను ధారపోయవలసి వస్తుంది

మనదేశంలో కొంతమంది సెనేటర్లు అచ్చగా మనం ఒకర్లమే యుద్ధాన్ని పోగించాలని చెపుతున్నారు కాని సంపూర్ణ యుద్ధంలోకి దిగేట్లయితే ఒక్క వారంలో అయేఖర్చు ప్రస్తుతం కొరియాలో అవుతున్న ఖర్చుకి దాదాపు పది, ఇరవైరెట్లు ఉంటుంది విదేశాలకు మనంచేసే సహాయంమీద మనదేశక్షేమం ఆధారపడి ఉన్నందువల్ల స్వల్ప రాజకీయాలు దానికి ఆటంకం కలిగించకూడదు

ఇజ్రేల్‌కు అమెరికా ఆర్థిక సహాయం

అరబ్ రాజ్యాలకు వ్యతిరేకమైన చర్య అని ఈజిప్టు ప్రకటన

కైరో, మే 18 ఇజ్రేల్‌కు అమెరికా ఆర్థిక సహాయం చేయడం తనకు విరుద్ధమైన చర్యగా పరిగణిస్తున్నట్లు ఈజిప్టు అమెరికాకు తెలియ పరిచినది కైరోలోని అమెరికా రాయబారి కైరోలోని ఈజిప్టు శాశ్వతిక విదేశాంగ మంత్రి ఇబ్రహీమ్ పాషాతో జరిపిన సమావేశానంతరం ఈజిప్టు విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు పై విధంగా ప్రకటించారు

అమెరికా రాయబారి నిన్న ఈజిప్టు విదేశాంగ మంత్రికి ఒకలేఖ అందజేశారు ఆలేఖలో "అరబ్ రాజ్యాలు సిరియాకు చేస్తున్న సైనిక సహాయం ఫలితంగా ఇజ్రేల్, సిరియాల మధ్య తీవ్రత పెరిగి, మధ్య ప్రాచ్యంలో శాంతి భద్రతలకు భంగం కలుగ వచ్చు"నని అమెరికా ప్రభుత్వం తెలియ పరిచినది ఇట్టి సహాయం కోర్టు వ్యవహారంలో జరిగిన యుద్ధ విరమణ సంధికి విరుద్ధమని కూడా అమెరికా హెచ్చరించినది

అమెరికా చేస్తున్న ఆర్థిక సహాయంతో ఇజ్రేల్ ఆయుధాలను కొని, అరబ్ దేశాలపై దురాక్రమణ చేయవచ్చునని అందువల్ల అట్టి సహాయం తమకు వ్యతిరేకమైన చర్య అని ఇబ్రహీమ్ పాషా అమెరికా రాయబారితో చెప్పారు

ప్రస్తుతం డమాస్కస్ అరబ్‌లీగు సమావేశంలో పాల్గొంటున్న ఈజిప్టు విదేశాంగ మంత్రి సాలహ్‌ఎల్‌దీన్ పాషాకు అమెరికా లేఖను పంపడం జరిగినది

ఇతర అరబ్ రాజ్యాల రాజధానులలో ఉన్న అమెరికన్ రాయబారులు కూడా నిన్న అట్టి లేఖలను ఆయా ప్రభుత్వాలకు అందచేశారట

ఇజ్రేల్ ఆయుధధారణ

విదేశాంగ మంత్రి మోషే షారెట్ ప్రకటన

టెల్‌అవీవ్, మే 18 ; "సిరియాలో ప్రవేశిస్తున్న ఇరాక్ సైన్యాలు ఇజ్రేల్‌పై దురాక్రమణకు పూనుకున్నట్లయితే, అది ఇంక చేసిన దాడిగానే పరిగణించి ఇజ్రేల్ తగిన చర్యలు తీసుకుంటుం"దని విదేశాంగ మంత్రి మోషే షారెట్ గతరాత్రి ప్రకటించారు

సమితి సైన్యాధిపతి జనరల్ విలియమ్‌కైలే నేడు ఇక్కడికివచ్చి, ఇజ్రేల్ ప్రభుత్వాధికారులతో సంభాషణలు జరుపుతారని తెలుస్తున్నది

ఇక్కడి ఇజ్రేలీ వర్గాలవారు ఇలా చెబుతున్నారు "అరబ్ రాజ్యాలు యుద్ధసన్నాహాలు చేస్తున్నవి దీనికిడెమాస్కస్‌లో అరాజ్యాలు జరుపుతున్న సంభాషణలే ఆధారం అందువల్ల వెంటనే సైన్యాలలో చేరవలసినదిగా ఇజ్రేల్‌లోని రిజర్వ్ సైనికులను ఆదేశించడమైనది కొంతవరకు ఆయుధధారణ చేయడానికి జరిగే ప్రయత్నాలకు ఇది ప్రారంభం"

కొరియాయుద్ధరంగం అంతటా కమ్యూనిస్టులదాడులు

అష్టమసైన్య కేంద్ర కార్యాలయం కొరియా, మే 18: మధ్యకొరియా యుద్ధరంగంలో తూర్పుతీరానికు దక్షిణంగా కమ్యూనిస్టు సైన్యాలు జరిపిన దాడిని బ్రిటిష్ ఆస్ట్రేలియన్ సైన్యాలు విజయవంతంగా ప్రతిఘటించినట్లు అష్టమసైన్య కేంద్ర కార్యాలయం నేడు ప్రకటించినది

అక్కడికి పశ్చిమంగా సేవూల్‌కు ఉత్తరంగా ఉన్న సమితి రక్షణశ్రేణి భేదించడానికి చైనా సైన్యాలు ప్రచండమైన దాడి జరిపినవి అక్కడి టర్కిష్ సైన్యాలు చైనా పదాతి సైనికులను వెనుకకు తరిమి గొట్టినవి

యుద్ధ రంగంలో అంతటా కమ్యూనిస్టు సైనికులు గుంపులుగా ఏర్పడి, సమితి సైనిక శ్రేణి చీల్చుకుని ముందుకు రావడానికి ప్రయత్నించారు

ఇంచేకు దక్షిణంగా ఎన్నో ప్రదేశాలలో సమితి బలాలను చీల్చుకుని, కమ్యూనిస్టు సైన్యాలు గతరాత్రి అంతా దక్షిణ దిశగా పురోగమిస్తూనే ఉన్నవి తూర్పు రంగంలో సమితి సైనిక వ్యూహం భగ్నమైనది అక్కడి అమెరికన్ సైనికులు తిరోగమించారు

సేవూల్ నగరానికి ఉత్తరంగా కమ్యూనిస్టు సైన్యాలు ఇంకా తీవ్రంగా దాడి జరుపుతున్నవి

సుప్రీంకోర్టు తీర్పుపై డా॥ అంబేద్కరు నిరసన

కుటుంబనిష్పత్తి ఉత్తరవుకు ప్రతిబంధకము ఉండరాదు

ఢిల్లీ, మే 18 భారత రాజ్యాంగ సవరణ చట్టమును సెలెక్టు కమిటీ పరిశీలనకై నిషేధించవలెనని ఇండియా పార్లమెంటులో భారత ప్రధాని నెహ్రూగారు చేసిన ప్రతిపాదనపై నేడు తిరిగి ఇర్షర్చ ఉపక్రమింపబడెను న్యాయ శాఖమంత్రి డా॥ బి ఆర్ అంబేద్కరుగారు యీ చర్చలో నేడు ప్రసక్తి కలుగ జేసికొని సభ్యుల విమర్శలకు ప్రత్యుత్తర మొసంగిరి ఈ సంగతచట్టము అనవసరమనిన్నీ, యీ సవరణ చట్టమును ప్రజానీకము పరిశీలించుటకై దీర్ఘకాల వ్యవధిని కొనగల యనియు పనియు సభ్యులు కొందరు ఆక్షేపించినందువల్ల అట్టి ఆక్షేపణలకు సమాధానముగా అంబేద్కరుగారిట్లు చెప్పిరి

ఉద్యోగములందును విద్యా సంస్థలయందును కొన్ని వరములు వారికి అవకాశములను ప్రత్యేకించి ఉంచవలెనని ముద్రాసు ప్రభుత్వపు కులనిష్పత్తి ఉత్తరువునందుకలదు దీనిని గూర్చి సుప్రీంకోర్టువారు రెండు తీర్పులనిచ్చిరి రాజ్యాంగ చట్టములోని 16 (4) నిబంధనను పంచియు 29 (2) నిబంధనను పరించియు యీ కులనిష్పత్తి ఉత్తరువు చెల్లదనియు విచక్షణ భావమును కొన్నివర్గముల వారి యెడల చూపుచున్నదనుటవల్ల ఆ ఉత్తరువు అక్రమమనియు సుప్రీంకోర్టు తీర్పుచెప్పెను ఈ తీర్పులు "సమానాలం అసంతృప్తికరముగా" నున్నవి

జాతీయదీనుల అహమ్మదుగారు లేచి యీ రీతిగా మాట్లాడుట సభామర్యాదకు విరుద్ధమని హెచ్చరికచేసిరి ఏ చట్టమునుగూర్చి యైనను పార్లమెంటు సభ్యుడు సమీక్షగా మాట్లాడవచ్చును కాని న్యాయమూర్తులను గూర్చి నిరసనగా మాట్లాడుట పార్లమెంటు సభ్యుడి మాత్రము కాదని చెప్పిరి

డా॥ అంబేద్కరుగారు బాసుమాత్రము రాజ్యాంగ చట్టములోని నిబంధనలకు అనుగుణముగా ఆ తీర్పు కన్పించుటలేదు

సభాధ్యక్షుడు సుప్రీంకోర్టు హక్కు చెప్పిన ఏ తీర్పును గురించియైనను అటువంటి వ్యాఖ్యానములు చేయుటమంత్రి సభామర్యాద కాజాలదు

అనంతరము అంబేద్కర్‌గారు రాజ్యాంగ చట్టములోని 16 (4) నిబంధనయొక్క అన్వయమును విమర్శిస్తూ యిలాఅన్నారు: హిందు వై జన్మించిన ప్రతివాడున్నూ ఏదోఒక కులమునకు చెందినవాడై యుండక తప్పదు, హిందూధర్మ శాస్త్రములోని మౌలికసిద్ధాంతమిది కాబట్టి వెనుకబడిన కొన్నివర్గముల వారికి స్థానములను ప్రత్యేకించవలసినందే విధిగా కొన్నికులములవారికి విధిగాప్రత్యేక సౌకర్యమును కల్పించుటయనును అటువంటి సందర్భములో ప్రత్యేకసౌకర్యములు లేకుండా మినహాయింపబడిన వరములవారు మిగిలిన కులములకు చెందినవారున్నారు కాబట్టి ఏదోఒకకులమువారిని మినహాయించకుండా మరొకవర్గమువారికి స్థానములను ప్రత్యేకించుటకు పాత్యంకాదు ఆ కారణాలచేత సుప్రీంకోర్టువారితీర్పు పూర్తిగా తృప్తికరమైనతీర్పుగా నామట్టుకునాకు కన్పించుటలేదు

రాష్ట్ర ప్రభుత్వములకు ఉపదేశ పూర్వకముగా కొన్ని మాత్రములు నిర్వచింప బడిన అధ్యాయములో 46 నిబంధనకలదు ప్రజలలో కొంచెం దుర్బల స్థితిలోనున్న తిరగతులవారి క్షేమ లాభమును గమనించి వారిని వృద్ధిలోనికి తెచ్చుట రాష్ట్ర ప్రభుత్వములు బాధ్యతగా నిర్వచించబడి యున్నది దుర్బల స్థితిలో నున్న తిరగతులవారు అనగా అప్పట్లో వెనుకబడిన వర్గముల వారని అర్థము స్వసంఘోద్ధరణ సామర్థ్యంలేని వారని అరం రాష్ట్ర ప్రభుత్వములకు గల యీ బాధ్యతను నిర్వర్తించ వలెనంటే, 15 నిబంధనను సవరించుట అవసరము

దుర్బల తిరగతుల వారి అభివృద్ధికి అధ్యంతరము కలుగనట్లు 29 (2) నిబంధనను గాని, 16 (4) నిబంధనను గాని అన్వయించుటకు అవకాశము లేకుండా చేయుటకై 15 నిబంధనను యిప్పుడు సవరించుట అవసరమై యున్నది

ఇండియాకు అమెరికా ఆహారధాన్యాలసప్లయి

సెనేట్ షరతులు అంగీకారయోగ్యం కాకపోవచ్చు

వాషింగ్టన్, మే 17 అమెరికా సెనేట్ నిన్న ఆమోదించిన సవరణ తీర్మానం రీత్యా అమెరికా ఋణం తీర్చుకొనడానికి ఇండియా తిప్పనిసరిగా మోనజైట్ పరిశుద్ధపరచి చేయవలసి వస్తుందా అనే సమస్య ఉత్పన్నమైనది

పరమాణుశక్తి ఉత్పత్తికి ఉపకరించే మోనజైట్ కాంక్సు ఎగుమతిని భారత ప్రభుత్వం లోడుగ నిషేధించినది.

అమెరికా కాంగ్రెసు ఉభయ సభలు సంయుక్తంగాఆ సవరణను ఒక షరతుగా విధించే పక్షంలో అది ఇండియాకు అంగీకారయోగ్యం కాదని సెనేటర్ బ్రియన్, మేక్‌మేహన్ ప్రభృతులు చెబుతున్నారు

ఆ సవరణ తీర్మానంలో ప్రతిపాదించబడిన బుణం చెల్లించే పద్ధతిని ప్రభుత్వం కాంగ్రెసు ఆమోదంగా పరిగణించ వలసి ఉంటుందో లేక అది ఒకమాదవ మాత్రమేనో అనేది నిర్ణయం కావలసి ఉన్నది

ఇండియాకు ఋణంగా ఆహార ధాన్యాలు సరఫరా చేయాలని ప్రతిపాదించే బిల్లును సెనేట్ నిన్న ఆమోదించినది. ఆఋణాన్ని రొక్కం రూపంగాకానీ, లేక ఆర్థిక సహకార సంస్థతో ఒడంబడిక రీత్యా మోనజైట్ కాని, అమెరికాకు అవసరమయ్యే ఇతర ఖనిజముల రూపంగాకాని చెల్లించవచ్చునని సెనేట్ ఆమోదించిన సవరణ తీర్మానంలో ఉన్నది అయితే అమెరికాకు ఇండియాలో తగినంత మోనజైట్ మంగనీషూ సరఫరా చేయాలని కూడా అది కూర్చిన్నదు

ఈ సవరణ తీర్మానంలో మెల్రెక్ జ్యాపారమంతా తనలజడినదని సెనేటర్ మేక్‌మేహన్ విమర్శించారు

కాంగ్రెసు సంయుక్త సమావేశం ఈసవరణ తీర్మానాన్ని నిరాకరించేటట్లు చేయడానికి ప్రయత్నం చేయగలవని సెనేటర్ బ్రిగెట్ చెప్పారు

ప్రతినిధులసభ పరిశీలిస్తున్న బిల్లుపైకూడా ఓటింగు జరిగిన తరువాత కాంగ్రెసు ఉభయ సభలు సంయుక్తంగా సమావేశమై అబిల్లులో ఒకేరూపంలో అంతిమంగా ఆమోదించవలసి ఉన్నది

సిరియాకు సైనిక సహాయం

అరబ్‌లీగు సమావేశం

డమాస్కస్, మే 17 ఇజ్రేల్, సిరియా సరిహద్దులగానాదాల విషయమై రాజకీయసంఘం సమర్పించిన కార్యాచరణ పథకం పరిశీలించిన మీదట అరబ్ లీగు రేపు సమావేశంజరుపుతుంది ఇతర అరబ్ లీగు సభ్యదేశాల సమిష్టి సైనికసహాయం అభ్యర్థిస్తూ సిరియా సమర్పించిన నివేదికపైచర్చలు కూడా రేపు ముగియగలవని తెలుస్తున్నది

ఇరాక్ ఇదివరకే సిరియాకు సమానవిధ్వంసక శక్తిస్మిదళాలంపినది సైరియా సమాలు కూడా పంపడానికి వాగ్దానంచేసినది

జీవితావసర వస్తువులు

జాబితా తయారు

['ఆంధ్రపత్రిక' విలేఖరి]

ఢిల్లీ, మే 17: జీవిత ముఖ్యావసర వస్తువులపై అమ్మకము పన్నును రాష్ట్ర ప్రభుత్వములు విధించకూడదని భారత రాజ్యాంగ చట్టములో నిషేధింపబడి యున్నది ప్రజల జీవితమునకు ముఖ్యావసరములైన వస్తువులు ఏవో తెలియజేస్తూ ఇండియా ప్రభుత్వము త్వరలోనే ఒక ఉత్తరువును ప్రకటించగలదని లాబీవర్గములద్వారా తెలియుచున్నది

12 బౌన్సుల రేషన్

బీహారులో అమలుపరిస్తే మద్రాసులోనూ అమలుకావాలి

మదరాసు, మే 18 బీహారులో రాష్ట్రమంతటరేషను ప్రమాణము దినమునకు 9 నుండి 12 బౌన్సులకు పెంచుటకు ఉత్తరువు చేసినట్లు నిన్న అచట రాష్ట్రమంత్రిగారు ప్రకటించిన వార్తను గూర్చి మదరాసు అధికారవర్గములందు విచారింపగ ఢిల్లీలో జరిగిన సభయందు యీవిషయం చర్చించలేదని తెలియుచున్నది రేషను పెంచుటేగాక ధరకూడ తగ్గించినట్లు వార్తలు గలవు లోటు రాష్ట్రమగు బీహారులోని రేషను పెంచినపుడు అట్టి పరిస్థితులేగల మదరాసు రాష్ట్రమునందుగూడ పెంచవలసియుండునని యీ విషయమును త్వరలో కేంద్రప్రభుత్వానికి విన్నవింతుమని యీయు మదరాసు ప్రధానోద్యోగి చెప్పిరి

సభాధ్యక్షుడు: ప్రస్తుతము ప్రభుత్వము సంకల్పించిన సవరణ ప్రతిపాదనల దృష్టితో చూడగా సుప్రీంకోర్టు తీర్పు అసంతృప్తికరంగా ఉన్నదనియే మీ అభిప్రాయమా?

డా॥ అంబేద్కరు ఆ తీర్పు రాజ్యాంగ చట్ట నిబంధనలకు అనుగుణముగా కన్పించుట లేదని నా అభిప్రాయము అది నా మనవి.

సభాధ్యక్షుడు: సుప్రీంకోర్టు తీర్పును గురించి అరీతిగా మంత్రిగారు వ్యాఖ్యానం చేయుట సక్రమముకాదని నా అభిమతం

రాజగోపాలాచారిగారు సుప్రీంకోర్టు తీర్పులమూలంగా మంత్రిగారికోర్కె ధర్మసందేహము కలిగినట్లున్నదని నా ఊహ

డా॥ అంబేద్కరుగారు మత, కులవిభేద కారణములను మాత్రమే పురస్కరించుకొని వివిధమైన విచక్షణయన్నూ చూపకూడదని రాజ్యాంగ చట్టములోని 29 (2) నిబంధనలో చెప్పబడి యున్నది ఈ నిబంధనలో "మాత్రమే" అనుమాట చాలా ముఖ్యమైనది మతభేదములనుకులభేదములను పురస్కరించుకొని మాత్రమేవిచక్షణ చేయకూడదు అని చెప్పబడియున్నది కనుక "మాత్రమే" అనుమాటకు గల విలువను పరిగణించవలసినంతగా పరిగణించలేదని నా ఉద్దేశం హిందూ సంఘములో ప్రతివానికి ఏదో ఒకకులము ఉంటుంది కనుక కొన్ని కులములను ప్రత్యేకిస్తే మిగిలిన కులములవారిని మినహాయించకతప్పదు. ఆ కారణంచేత సుప్రీంకోర్టు తీర్పు నాకు సంతృప్తికరంగా కన్పించలేదని అన్నాను ఈ సభవారికి తెలిసిన విషయము చెట్టివైనప్పటికీ నేను లాయరుగా పనిచేయుచుండే సమయమందు న్యాయస్థానములలో నిన్యాయమూర్తులతో నేను చెప్పుచుండెడి మాటలనే యిప్పుడు కూడా చెప్పుచున

గంటల పంచాంగం

ఖర సం॥ వైశాఖ శు॥ త్రయోదశి
1951 సం॥ మే 19 శనివారం
శు॥ త్రయోదశి సా 5 58 చిత్ర ప11 84వర్జ్యం
సా 4 88 ల 6-6 కు
శు॥ చతుర్దశి మే 20 ఆదివారం
అ॥ చతుర్దశి ప 2 47 స్వా ప 9 19 వర్జ్యం
ప 2-18 ల 3-48 కు

ఆంధ్రపత్రిక

ఒడలేయని యొపరి చిత్త ము
త్రియమగు తన మన బుద్ధి కగు జా
వాదుంతు నవసేయుటకునికి వలయుటయు
పరమధర్మపథమం కాన్ (మహాభారతము)

ఖర సం॥ వైశాఖ శు॥ త్రయోదశి
శనివారం

కృపలానీ రాజీనామా

కాంగ్రెసు జాతీయసంస్థగా గాక ప్రముఖరాజకీయపక్షముగ వ్యవహరించవలసిన అవసరము ఏర్పడినది నూతనరాజ్యాంగము ననుసరించి అయిదారు మాసములలో శాసనసభలకు ఎన్నికలు జరుగనున్నవి కాంగ్రెసువాదులు కట్టుదిట్టముగ, కాంగ్రెసు సుసంఘటిత రాజకీయపక్షముగ వ్యవహరించినగాని, కాంగ్రెసు ప్రతికూలవర్గముల సమష్టి ప్రతిఘటనను జయప్రదముగ ఎదుర్కొనుట సాధ్యముగాదు రాబోవు ఎన్నికలందు కాంగ్రెస్ అపజయమందిన అంతర్యుద్ధము తప్పదను రాష్ట్ర ఆర్థికమంత్రి అభిప్రాయము వహేతుకముగాకపోవచ్చును కాంగ్రెసు కాంగ్రెస్ ప్రభుత్వములు ఇప్పటివలెనే ఇకముందుకూడ వ్యవహరించిన అంతర్యుద్ధము యథార్థముగ అనివార్యమేకావచ్చును కనుక అంతర్యుద్ధ ప్రజ్వలనకాంగ్రెస్ జయాపజయములపైగాక అధికారము నందున్న పక్షము అనుసరించు విధానములపైననే ఆధారపడి యుండును

కాంగ్రెస్‌సంస్థ 1947 ఆగస్టు15 నుండి క్రమముగ బలహీనమగుచున్నది కాంగ్రెస్‌వాదులలో అనైక్యతప్రబలి వ్యక్తిగత అభిప్రాయములు, అభిమాన దురభిమానములు అధికమై భారతజాతీయసంస్థ విచ్ఛిత్తికు దారితీయుచున్నది ప్రముఖ కాంగ్రెస్‌వాదులు కాంగ్రెస్ నుండి వైదొలగుచుండిరి పశ్చిమబెంగాల్ నందు పి సి ఘోష్, బీహార్‌నందు మహామాయప్రసాద్, ఉత్తరప్రదేశ్ నందు రఫీ అహమ్మద్ కిద్వాయ్ ఆంధ్రలో ప్రకాశంప్రభృతులు 'అధికారకాంగ్రెస్' ప్రతికూలురైన కాంగ్రెస్‌వాదులకు నాయకత్వమువహించిరి ఈ వర్గముల నన్నింటిని ఒక అఖిలభారతపక్షముగ సంఘటిత పరచుటకు ఆచార్యకృపలానీగారు ప్రయత్నించుచుండిరి కాంగ్రెస్‌నందుండి ఈ "కాంగ్రెస్ వాదులంద"రిని కాంగ్రెస్ అధికారవర్గమునకు ప్రతికూలముగ సంఘటితపరచుట సాధ్యముగాడని ఆచార్యకృపలానీగారు అరుమానముల అనుభవముపై గ్రహించిరి ఇపుడు కాంగ్రెస్‌నుండి రాజీనామా నిచ్చిరి ఇదేప్రకారము వీరి సహచరులందరు క్రమముగ కాంగ్రెస్‌నుండి వైదొలగెదరు

ఇట్టి ప్రముఖ నాయకులు కాంగ్రెసునుండి వైదొలగి కాంగ్రెసు ప్రతికూలపక్షముగ ఏర్పడుటవలన కాంగ్రెసు సంస్థ దుర్బలమైనదనుటకు సందేహము లేదు కాంగ్రెసు ప్రజాసామాన్యమునకు క్రమముగ దూరమగుచున్నది ఈ పరిస్థితికి అధికారమునందున్న కాంగ్రెసు వాదులు ఎంత బాధ్యులో వారికి ప్రతిపక్షముగ వ్యవహరించుచున్న కాంగ్రెసువాదులూ అంత బాధ్యులే రాష్ట్రకాంగ్రెసు సంఘములను రాష్ట్రకాంగ్రెసు మంత్రి వర్గములు విమర్శించి, కాంగ్రెసు సంఘ నాయకత్వమును దూషించుచున్నందున కాంగ్రెసు సంఘములపై ప్రజకు గల గౌరవము తగ్గెను రాష్ట్రకాంగ్రెసుసంఘములు మంత్రివర్గములపై దుమ్మెత్తిపోయుచుండుటవలన కాంగ్రెసు మంత్రి వర్గములలో ప్రజలకు విశ్వాసము తగ్గెను ఈవిధముగ ఇరుపక్షముల వారు కాంగ్రెసును దుర్బల మొనర్చుటకు శాయశక్తుల కృషిచేసిరి కాంగ్రెసు అధిష్ఠానవర్గము ఈవిషాద స్థితిని నివారించుటకు ఎట్టి ప్రయత్నము చేయలేదు

తత్ఫలితముగ కాంగ్రెసునందు వ్యక్తిగత రాజకీయములు ప్రబలినవి కాంగ్రెసు అధ్యక్షునితో ఆచార్య కృపలానీగారు గత డిసెంబరునుండి నేటివరకు జరిపిన ఉత్తరప్రత్యుత్తరములను పరిశీలించిన కృపలానీ ప్రభృతులు కాంగ్రెసునుండి వైదొలగుటకు సిద్ధాంతములు గాక వ్యక్తి ద్వేషములే కారణమని విదితమగుచున్నది తన రాజీనామాకు కారణము ప్రస్తుతము అధ్యక్షుడుగనున్న పురుషోత్తమదాసు టాండన్‌తో ఏర్పడిన అభిప్రాయ భేదములే కారణమని కృపలానీగారు ప్రకటించుటవలన ఈ విషయము మరింత స్పష్టమైనది కాంగ్రెసు అధ్యక్షుడు తనకార్యవర్గమును, తన కార్యదర్శులను ఎన్నుకొనుటలో కృపలానీగారి అంగీకారమును పొందియుండిన వీరీ విధముగ కాంగ్రెసునుండి వైదొలగి యుండెడివారుగాదు కాని అట్టిది ఎన్నటికీ ఆచరణ సాధ్యముగాదు కృపలానీగారు మిరట్ కాంగ్రెసు అధ్యక్షుడుగ ఎన్నికైనపుడు వారు కార్యవర్గమును ఎన్నుకొనిన విధానమును కార్యదర్శులను నియమించిన పద్ధతిని గుర్తుంచుకొన్న వారెవ్వరు నేడు కృపలానీగా రనుసరించుచున్న విధానమును హర్షింపరు

ఇటీవల పండిట్ నెహ్రూ, మౌలానా ఆజాద్ ప్రభృతులు జరిపిన కాంగ్రెస్ ఐక్యతాసంప్రతింపులు విఫలమగుటకు టాండన్ ప్రభృతుల విధానముగాక, కృపలానీప్రభృతుల ధోరణే కారణము ఎన్నికల కమిటి యందు కృపలానీ, కిద్వాయ్‌గారలకు స్థానమిచ్చుటకు కాంగ్రెస్ అధ్యక్షుడు సమ్మతించెను ఆ స్థానములను అంగీకరించుటకు వీరును సిద్ధముగనే యుండిరి కాని ఈ పదవులను స్వీకరించిన ప్రజలు తమ్ము కేవలము పదవీ వ్యామోహపరులని అపార్థము చేసుకొందురను భయముతో వారా స్థానములు నంగీకరింపలేదు దీనినిబట్టి వీరికి ప్రధానము కాంగ్రెస్ ఐక్యతగాదని, కాంగ్రెస్ విధానమును సంస్కరించుటగాదని, కేవలము కాంగ్రెస్‌లో అధికారము నందున్న వారికంటెతాము ఋజు వర్తనగల వారమని ప్రజలు విశ్వసించునట్లు వ్యవహరించుటేయని స్పష్టమగుచున్నది ఇట్టి మనస్తత్వముతో వీరు కాంగ్రెస్‌నందున్నంతకాలము కాంగ్రెస్‌కు వీరివలన ప్రయోజనము కంటే, నష్టమే అధికము

"మీరు ఏర్పాటు చేయనున్న పక్షములోకూడ 'స్వార్థపరులు' చేరి మీ లక్ష్యసాధనకు ప్రతిబంధకములు కల్పించిన ఏమిచేయుదురని" ప్రశ్నింపగ అప్పుడా పక్షమునుకూడ వదలి వెళ్లుదుమని ఆచార్య కృపలానీగారు ప్రకటించియుండిరి దీనినిబట్టి సమర్థులైనవారిని, తమ లక్ష్యసాధనకు తోడ్పడగలవారినే తాము ఎన్నుకోగలమను విశ్వాసము కృపలానీగారికే లేనట్లు స్పష్టమైనది అంతే గాదు సంస్థను సంస్కరింపగల సామర్థ్యములేనందున సంస్థనువదలి వెళ్లుటే వారి విధానమని కూడ స్పష్టమైనది అట్టివారు కాంగ్రెసును వదలివెళ్లుటలో ఆశ్చర్యము లేదు కాంగ్రెసును సంస్కరింప వలసిన అవసరముగలదు కాంగ్రెసు ప్రభుత్వములు సవ్యముగ వ్యవహరించునట్లు చూచుట ప్రధానవిషయమే కాని అది ఇట్టివారు కాంగ్రెసునుండి వైదొలగుటవలన సాధ్యమగునా?

కృపలానీ రాజీనామాకు ఢిల్లీ వర్గాల విచారం

పాట్నా సభానంతరం కిద్వాయ్‌గారి రాజీనామా?

న్యూఢిల్లీ, మే 17 ఆచార్య కృపాలనీ రాజీనామా ఇచ్చిన వార్త ఇక్కడి కాంగ్రెసువర్గాల వారికి విచారం కలిగించినది

అఖిలభారత కాంగ్రెసు సంఘ సమావేశానికి ముందు కాంగ్రెసులో ఐక్యత సాధించడానికి పండిత నెహ్రూ మౌలానా ఆజాద్ చేసిన ప్రయత్నాలు విఫలమైనవి అప్పటి నుండి ఆచార్య కృపాలనీ కాంగ్రెసును విడివెడలగడం తథ్యమని అందరూ భావిస్తున్నవే

కృపాలనీ సహచరుడు శ్రీ రమాదారి సౌకర్యాలశాఖామంత్రి అయిన రఫీ అహ్మద్ కిద్వాయ్ అధికారరీత్యా తనపదవికి ఇకా రాజీనామా సమర్పించలేదని తెలుస్తున్నది జూన్ నెల ప్రారంభంలో పార్లమెంటు సమావేశం ముగియగానే కాంగ్రెసునుండి వైదొలగనున్నట్లు ఆయన ప్రధాని పండిత నెహ్రూకు తెలియపరిచారట కాని ఆయన మంత్రివర్గం నుండి వైదొలగే విషయం గురించి ఇంకా నిశ్చయంగా ఏమీ తెలియదు

కాంగ్రెసునుండి వైదొలగే వారు పాట్నాలో జరిపే సమావేశానంతరం కిద్వాయ్ రాజీనామా సమర్పించే విషయంపై నిర్ణయం తీసుకొనడం జరుగవచ్చు ఆ సమావేశంలో నూతన రాజకీయ పక్ష స్థాపనకు ఒక కార్యక్రమంకూడా నిర్ధారణకావచ్చు

కాంగ్రెస్ అధ్యక్షునికి కృపలానీగారి లేఖ

మద్రాసు, మే 17 కాంగ్రెసునుండి రాజీనామా ఇచ్చుచూ కాంగ్రెసు అధ్యక్షునికి వ్రాసిన లేఖలో శ్రీ కృపలానీ ఐక్యతకొరకు జరిగిన సంప్రదింపులు ఎట్లు విఫలమైనదీ తెలుపుచు ఇట్లు వ్రాసిరి

"కాంగ్రెసు వాదులలోని వివిధ వర్గముల మధ్య సామరస్యమును సాధించుటయేగాక ఇవల కాంగ్రెసునుండి చీలిపోయిన వారిని కాంగ్రెసులోనికి తీసికొనివచ్చి అదేవిధముగ రాష్ట్రములలోగూడ సామరస్యమును సాధించుట అహమ్మదాబాద్ ఐక్యతా తీర్మాన ఉద్దేశ్యమై యున్నదనియు కాని ఉత్తర ప్రదేశ్, బెంగాల్ రాష్ట్రములలోని కాంగ్రెసు వాదులను కలుపుకొనుటకు ప్రయత్నము ఏమీ జరుగకపోగా పై పెచ్చు వారలను తరిమివేయుటకు చురుకుగ పని జరుగుచున్నట్లు తమకు ఫిర్యాదులు చేరినవనీ ఎప్పటికప్పుడు తన ప్రతిపాదనలను నిరాకరించుట తప్ప ఐక్యత సాధించే మార్గమును శ్రీ టాండన్ సూచించ లేదని శ్రీ కృపలానీ వ్రాసియున్నారు

వా ఉత్తర ప్రత్యుత్తరముల లోనూ ముఖాముఖి చర్చలలోను గత కాంగ్రెసు ఎన్నికలలో జరిగిన అవినీతి అక్రమ చర్యలను గురించి విచారణ చేయుటకు ఒక కమిటీని వేయవలెననియు, అందుకు కారకులయిన వారిపై పెద్ద చిన్న తారతమ్యములేకుండా విచారణ జరిపించవలసిందనీ కోరియున్నాను ఈ పని జరిగియుండిన కొంత విశ్వాసము వుండేది కేంద్రకార్యాలయము పక్షపాతరహితమైన వ్యక్తులక్రింద వుండవలెననికూడ సూచించగ ఈ రెండు సూచనలనుకూడ నిరాకరించుటవలన ప్రజలలో సంపన్నట్ల విశ్వాసము తగ్గివదనికూడ కృపలానీ లేఖలో వ్రాసిరి

కొంతకాలము గడచిన తరువాత ఏప్రియల్ 6వ తేదీన "మనమంతా కలిసి పనిచేయకల్గుదుమని మీరుభావించే యెడల లేఖ జరుగు కార్యవర్గ సమావేశమునకు ఆహ్వానించెదను" అని టాండన్ వ్రాయగ నేను చేసిన సూచనను అంగీకరించి వారు కార్యవర్గసమావేశముఆహ్వానముతోపాటు క్రమశిక్షణ తీర్మానమును జతపరచుట మీ ఉద్దేశ్య మేమైనను ఐక్యతకోసేవాడు చేయతగినపనికాదని వా అభిప్రాయమనికూడ కృపలానీ వ్రాసిరి

"నేను చేసిన రెండు సూచనలను మీరు (టాండన్) నిరాకరించినట్లు మే 2 8 తేదీలలో ఫ్రంట్‌లోని నా ఇతర మిత్రులకు తెలిపితిని ఐకమత్యము పుడిరేసూచనలను ఏమీచేయలేదనికూడ వారికి చెప్పియున్నాను ఫ్రంట్ వునికి శాస్త్రీయమా, అశాస్త్రీయమా అనే మాట వదిలి చేపడతుగ ఫ్రంటును రద్దుచేయవలెనని మీరు మీ మిత్రులు సూచించి యున్నారు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ మౌలానా ఆజాద్ అభిప్రాయములు తెలుసుకొని ఫ్రంటును రద్దు చేయుటకు తీర్మానించియున్నాము ఈ నిర్ణయము 8వ తేదీన జరిగెను 5వ తేదీన ఆ భా కాం కమిటీ సమావేశమునకు 45 నిమిషములు ముందుగ మిమ్ములను ఆజాద్‌ను కలుసుకొనవలెనని కోరితి కిద్వాయికూడ చర్చలలో వుండవలెనని నేను అన్నాను మీరు అంగీకరించారు మాట్లాడుకున్నాము కేంద్ర ఎన్నికల కమిటీ సభ్యుల అయిదుగురి పేర్లలో మా ఇదరి పేర్లు చెర్చినట్లు తెలిపియున్నారు ఫ్రంటును రద్దుచేసిన తరువాత అధికార పదవిని అంగీకరించ జాలమని నెహ్రూకు ఏప్రియల్ 15వ వ్రాసినప్పటికీ మా అంగీకారము లేకుండా మా పేర్లను చేర్చుట న్యాయముకాదని సూచించి యుంటిమి మా వాదనలోని సబబును మీరు అంగీకరించి సహకరించాలనే ఆదుర్దా కొద్దీ ఎన్నికల కమిటికి వేరే రెండుపేర్లు సూచించియున్నాను మా పేర్లను మాత్రము చేర్చుటకు అంగీకరించబడినదనీ మాత్రలు వచ్చినవరకు నిర్ణయించిన వారిని సంప్రదించవలసివుండునని తెలిపారి మాకు ఆశ్చర్యమైనది అప్పటి మా ఇదరి పేర్లను అంగీకరించిన దయాపరులెవ్వరో తెలుపనేలేదు బహుశా జాబితాను మీరుగాని మౌలానా గాని కార్యవర్గముగాని తయారుచేసి వుండకపోవచ్చును

"అంతట మరల నేను కనీసం ఆయులలో వున్న కేసుల విచారణకు కమిటీ వేయవలెనని సూచించియున్నాను యీ సూచననుకూడ మీరు అంగీకరించలేదు వానిని పరిష్కరించుటకు కాంగ్రెసు కార్యాలయమే చాలునని కూడ అంటిరి అంతట కేంద్రకార్యాలయమును మూసివేయుమన్నదాయని అడిగినాను జరిగినదానికి మార్పులేదు సహజముగ అవసరముయేర్పడి నప్పుడు చేయవలసినమార్పులు తప్ప ఇతర మార్పులుచేయలేదని మీరు చెప్పియున్నారు అట్లామన సమావేశముముగిసెను

"ఐక్యతాతీర్మానమును అమలుజరుపుటకు మీరు మా సూచనలను ఆంగీకరించనూలేదు మీరు కాంగ్రెసుఅధ్యక్షులుగ సూచనలేమియూ ఇవ్వనూలేదని దీనివల్ల స్పష్టమవుతున్నది ఐక్యతకొరకుజరిగిన కృషిఅంతా విఫలమైన దున యీ విషయమునంతనూ చర్చించుటకు అ భా కాంగ్రెసు సంఘమునకు అవకాశమిచ్చెదరని ఆశించినాను మొదటినుండి మీరు అనుసరించుచున్న దృక్పథమువల్లనే సమాధానము కుదరకుండా పోయినదని యీ వుత్తరమువల్ల మీకుతెలియును ఏ సంస్థనాయకత్వముక్రింద జాతీయ పోరాటములో పాల్గొనినానో ఏ సంస్థను యెక్కువ ప్రేమించుచున్నానో ఆ సంస్థను విడిచి బయటవలెననుకొనుట బాధగవున్నది ప్రస్తుతము నాకున్న అభిప్రాయములు అధికారములోవున్న కాంగ్రెసువారిపై,మీపై ఆ అభిప్రాయముల ప్రభావము చూస్తే సంస్థను ఇండి రాజీనామా ఇచ్చుట గౌరవప్రదమని తోచుచున్నది ఇందు మూలముగ రాజీనామా ఇచ్చుచున్నాను దేశము అనేక కష్టములలో వున్నప్పుడుగూడ కలిసిమెలిసి పనిచేయలేనివారమనే భావము నిర్మదుచున్నందుకు మాత్రమే విచారముగ యున్నది

"కాంగ్రెసు విధానములు ప్రాథమికసూత్రములలో పూర్తిగ ఏకీభవించుచున్నవని కాంగ్రెసు డెమొక్రెటిక్ ఫ్రంటును ఏర్పరచునప్పుడు చేసిన ప్రకటనను మరల పునఃపరిశీలన చేయుదును కనుక, నేను సంస్థను విడువుచున్నానంటే, ప్రస్తుతము కాంగ్రెసు నిర్వహణ కాంగ్రెసు సిద్ధాంతములను అమలుజరిపేందుకు యోగ్యముగలేదని నా దృఢవిశ్వాసమే కారణము నేను కాంగ్రెసులో లేకపోయినా కాంగ్రెసు మూలసిద్ధాంతములకు అనుగుణమైన కార్యక్రమమునుఅనుసరించు నాయకులను ఇచ్చేయెడల వారితో సహకరించుట సర్వదా సంతోషదాయకమై ఇద్దరు అన్నదమ్ములు కలిసి వుండలేక విడిపోయినకొలదివారు తమ బంధుత్వమును మరచి ఎట్లు కలియదురో మా విడిపోవుటగూడ అటువంటిదనే నా అభిప్రాయము జాతిక్షేమముకొరకు నేను తీసుకొనిన ఈ చర్యవల్ల వ్యక్తిగత గౌరవము, స్నేహితులకు ఎటువంటి అభ్యంతరమురాదని నేను ఆశించుచున్నాను" అని కృపలానీ తమ లేఖను ముగించిరి.

విలేఖరులతో గోష్ఠి

మాజీ కాంగ్రెసు అధ్యక్షుడు ఆచార్య కృపలానీ కాంగ్రెసునుండి రాజీనామా ఇచ్చిరి (ఈవార్త నిన్నటి పత్రికలోనే ప్రకటింపబడింది)

రాజీనామా లేఖను కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పురుషోత్తమదాస్ టాండన్‌కు పంపుచు టెలిగ్రాం ద్వారాకూడ తెలియబర్చిరి శ్రీ కృపలానీ గాంధీ గ్రామమువెళ్ళి మథురనుండిగురువారంఉదయమే మదరాసుకచ్చిరి

శ్రీ కృపలానీ కాంగ్రెసు అధ్యక్షునికి వ్రాసిన లేఖను గురువారం సాయంత్రం 4 30 లకు శ్రీ రామశాస్త్రి గోయంకా ఇంటివద్ద పత్రికావిలేఖరులకు విడుదల చేసిరి

"నేటి కాంగ్రెసువదకి నిర్వహణ కాంగ్రెసు సిద్ధాంతములను అమలు జరుగుటకు యోగ్యముగ లేనందున తాను కాంగ్రెసును వదలివలసి వచ్చినదని" శ్రీ కృపలానీ రాజీనామా లేఖలో తెలిపిరి

శ్రీ కృపలానీ విలేఖరులతో మాట్లాడుచూ కాంగ్రెసు అధ్యక్షునితో వచ్చిన విభేదములు తక్షణ కారణమైనవనా రాజీనామా ఇచ్చుటకు ఇంకనూ ఇతర కారణములు వున్నవని చెప్పారి దేశపరిస్థితి కాంగ్రెసుయొక్క అసహాయస్థితి ముఖ్యకారణమనిరి

పార్లమెంటులో సభ్యత్వమునకు రాజీనామా ఇవ్వదలవలేదని చెప్పి ఇతరులందరి కన్నమిన్నగా తాము ప్రజలకు ప్రాతినిధ్యము వహించుచున్నామని శ్రీ కృపలానీ చెప్పారి

కాంగ్రెసు అధ్యక్షుడు రాజీనామా ఇవ్వమన్నా ఇవ్వరా అనగా వారి అభిప్రాయమును ప్రజాభిప్రాయముగ నేను భావించినపుడు ఆలోచించెదననిరి

ప్ర - ప్రజాభిప్రాయమునకు గీటురాయి ఏది?

స: రానున్న ఎన్నికలే తెలియజేయగలవు

ప్ర - ఈలోగ ఏమి చేయుదురు?

ఇంగ్లండులో వలెనే పార్లమెంటు సభ్యులకు ఒక నియోజక వర్గములేదు నియోజక వర్గమువుండి వారు అనుమతి బెట్టిందిన సభ్యత్వమునకు రాజీనామా ఇచ్చుట న్యాయము పార్లమెంటులో పార్టీరంగు మార్చుటకు పార్టీ అనుమతి అవసరములేదు

ప్ర - కిద్వాయికూడ పార్లమెంటులో పార్టీ మార్చుకొనెదరా?

స ఆయన కొంతకాలము ఉండాత్మైన మనిషి నా మాదిరి తేలికగా మారలేదు

ప్ర - కిద్వాయితో ఏమి చర్చించారో తెలుసుకొని వచ్చునా?

స నా రాజీనామాసందర్భములో కిద్వాయితో చర్చించలేదు ఎవరితోనూ చర్చించ వలసిన అవసరములేదు

ప్ర: ఐక్యతచేకూర్చే ప్రయత్నములు ఎందుకువిఫలమైనవి

స అదంతా నా రాజీనామాలేఖలో వున్నది అంతకుమించి కాంగ్రెసుగురించి నేనేమీ చెప్పదలచలేదు

ప్ర: మీతరువాత కాంగ్రెసుకార్యక్రమ మేమిటో తెల్పెదరా?

స: వేచివుంటే అదితెలుస్తుంది

మరో ప్రశ్నకు సమాధానముగ కాంగ్రెసులో తాను సభ్యుడుగవుండదగిన పరిస్థితులు లేవని కృపలానీ సమాధానమిచ్చిరి

ప్ర: మీరు వేరేపార్టీ పెట్టనున్నారవచ్చునా?

స ఆ సంగతియిప్పుడు చెప్పలేను

ప్ర: ఈ పరిస్థితులలో అ భా కాంగ్రెస్ సంఘం ప్రత్యేక సమావేశమువల్ల ప్రయోజనమేమైనా వుంటుందా?

స ఆ విషయం సమావేశము జరుపుటకు సంకల్పించినవారిని అడగవలసి వుంటుంది

ప్ర పార్లమెంటులో మీ ముందు కార్యక్రమమేమి?

స నేను మొదటినుండియూ ప్రతిపక్షముగనే వ్యవహరించుచున్నాను

ప్ర తరువాత కర్తవ్యమేమిటి?

స ఇక కర్తవ్యము శ్రీ టాండన్‌దే

ప్ర మీయీ నిర్ణయమునకు తిరుగులేదా?

స మానవవ్యవహారములు యెంతతిరుగు లేనికో ఇదీ అ దే

ఆచార్యకృపలానీ నేటిరాత్రి విమానములో నాగపూర్ వెళ్ళిరి

కృపలానీ ప్రకటనతో కిద్వాయ్ ఏకీభావం

మదరాసు, మే 17 "నేను కాంగ్రెసునుండిగాని, మంత్రివర్గము నుండిగాని రాజీనామా ఇవ్వలేదు కాని శ్రీ కృపలానీ చెప్పు ప్రతి అక్షరముతో ఏకీభవించు చున్నాను" అని శ్రీ రఫీ అహమ్మద్ కిద్వాయి నేట రాత్రి ఢిల్లీ వెళ్లేముందు విలేఖరులకు తెలిపిరి

ఇక రాజీప్రయత్నము అవతలి వరమునుండి రావలసి యున్నదనియు, అ భా కాంగ్రెసు సంఘమును సమావేశపరచే యత్నము సఫలమైనయెడల కాంగ్రెసులో ఐక్యత ఏర్పడుటకంటె అనుకూలమైన వాతావరణము ఏర్పడగలదని కూడ శ్రీ కిద్వాయి అభిప్రాయపడిరి

"సిద్ధాంతములమీద కాంగ్రెసుకు మాకు లేదా ఏమీలేదు కాంగ్రెసునుండి బయటకు పోవుటకు రాజకీయకారణ మేమీలేదు కాని కాంగ్రెసు ప్రజాస్వామిక సిద్ధాంతములలో పని చేయుటలేదనియే అందువలన మేము కాంగ్రెసును వదలవలసి వచ్చుచున్నది'అని శ్రీ కిద్వాయి అనిరి

"ఇంతేకాకుండ శ్రీ కృపలానీ చేసిన ఆక్షేపణలను పరిశీలించుటకు అ భా కాంగ్రెసు సంఘమునకు అవకాశమే ఇవ్వలేదు 1922/28 కాసనసభలకు వెళ్లవలెనని చేసినవారికి, అక్కడ లేదనేవారికి తగాయిదాలు వచ్చినప్పుడు వాలుగు పార్టు అ భా కాం కమిటీ సమావేశమయ్యేను మూడుసార్లు కార్యవర్గము మారినది పార్టీ ప్రజాస్వామిక పద్ధతుల్లో వ్యవహరించవలెన"ని శ్రీ కిద్వాయి చెప్పిరి

విడిచి పోవుటకన్న సంస్థలో వుండే సంస్థను సంస్కరించుట మంచిది గాదా యనగా ఎన్నికల సక్రమముగ జరిగిన కాంగ్రెసునుండి వెళ్లిపోవుట అవ్యక్తమే అవుతుంది కాని "ఎన్నికల సక్రమముగ జరుగలేదు కృపలానీ ఆ విషయమును విచారణ చేయించవలెనని మొదటినుండీ అడుగుచునే యున్నారు సంస్థలో వుండి సంస్కరించే సావకాశము లేనప్పుడు, బయటకు వచ్చి చేయుటే మంచిద"నిరి

కాంగ్రెసునుండి మీ రెప్పుడు రాజీనామా ఇచ్చెదరని అడుగగా ఆ "ప్రశ్నకు ఇవ్వాళ మీకు సమాధానముకాదా'ని కిద్వాయి చెప్పిరి

కాంగ్రెసునుండి రాజీనామా ఇచ్చినందున శాసన సభా సభ్యత్వములకు రాజీనామా నివ్వవలసరము లేదనికూడ శ్రీ కిద్వాయి వెల్లడించిరి పోలిటికులు కాంగ్రెసునుండి చీలిపోయినప్పుడు దాని రాజేంద్రప్రసాద్ గత ఎన్నికలు స్వాతంత్ర్యము సంపాదించే సమస్యమీద జరిగినవనియు, ఆ విషయములో ఎవరికీ లేదా లేనందున పోలిటికులు రాజీనామానివ్వ నవసరములేదని చెప్పవలికూడ కిద్వాయి అనిరి తాము 1919లో కాంగ్రెసులో చేరినావనికూడ కిద్వాయి తెలిపిరి

శ్రీ కిద్వాయి రాత్రి విమానములో ఢిల్లీ వెళ్లిరి

మోహన్‌లాల్ గౌతమ్ వ్యాఖ్య

లక్నో, మే 17 భారతజాతీయ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ మోహన్‌లాల్ గౌతమ్ ఆచార్య కృపలానీ రాజీనామాపై ఈరోజున ఇలా వ్యాఖ్యానించారు

"ఆచార్య కృపలానీ కాంగ్రెసునుండి వైదొలగడం నాకు విచారంగాఉన్నది అయినా, రాజీప్రయత్నాలు సఫలంకాగలవనీ, ఆచార్యజీ కాంగ్రెసులోనే ఉండిపోవడం సాధ్యంకాగలదనీ ఆశిస్తున్నాను"

ఉత్తరప్రదేశ్ రాష్ట్రకాంగ్రెసు సంఘ అధ్యక్షుడు ఆచార్య జుగల్ కిశోర్ యీ ప్రకటించారు:- ఆచార్య కృపలానీ కాంగ్రెసు నుండి వైదొలగడానికి నిశ్చయించడం మాకందరికీ విచారకరమైన విషయం ఆయన కాంగ్రెసులోనే ఉండేటట్లు చేయడానికి మా శక్తివంచనలేకుండా కృషిచేయగలము ఆయన అట్టివర్గరీతినుకొనడం దురదృష్టం తత్ఫలితంగా ఆయనలక్ష్యసాధనకే భంగం కలుగవచ్చును"

కేలప్పన్ ప్రభృతుల రాజీనామా

కాలికట్, మే 18: ఆచార్య కృపలానీ రాజీనామాను పురస్కరించుకొని కేరళ కాంగ్రెస్ ప్రముఖులు కే కేలప్పన్ కే దామోదరమీనన్ (పార్లమెంటు సభ్యుడు) వి శంకరనారాయణమీనన్‌గార్లు తమ కాంగ్రెస్ సభ్యత్వములకు రాజీనామా నిచ్చిరి

పశ్చిమబెంగాల్ కాంగ్రెసు ప్రజాస్వామ్య పక్షం

కలకత్తా, మే 17 పశ్చిమబెంగాల్‌లోని కాంగ్రెసు ప్రజాస్వామ్యపక్షానికి చెందిన కాంగ్రెసువాదులు ఒక్కుమ్మడిగా రాజీనామాలు సమర్పించి, కాంగ్రెసునుండి వైదొలగుతారని నేడిక్కడ విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది

ఆంధ్రరాష్ట్ర నిర్మాణ సమస్య

రంగాగారి సూచనపై పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ నిర్ణయం

న్యూఢిల్లీ, మే 18 ఆంధ్ర కర్ణాటక రాష్ట్రాల నిర్మాణం సుగమ మయ్యేందుకుగాను పరిణామకాల నిబంధనల ప్రకారం యూనియన్ ప్రభుత్వమునకున్న అధికారమును చలాయించే గడువును పొడిగిస్తూ, రాజ్యాంగచట్ట సవరణ బిల్లులో అవకాశము కల్పించవలెనని ప్రధానమంత్రి పండిట్ నెహ్రూకు రంగాగారు వ్రాసిన లేఖను గురించి పార్లమెంటరీ కాంగ్రెసుపార్టీ కార్యవరమున్ని చర్చించింది రంగాగారి సూచనవిషయమై యేదైనా నిర్ణయం చేసే బాధ్యతను కాంగ్రెస్ కార్యవర్గమునకు వదలి వేయుటకు నిశ్చయింపబడినట్లు తెలుస్తున్నది

ఈవిషయమై రంగాగారిని కలుసుకొని మాట్లాడగా పరిణామకాల నిబంధనల అధికారమును చలాయించే గడువు పొడిగింపబడినట్లయిన యేరాష్ట్రమునైనా పునర్నిర్మించుట సుసాధ్యమని, దీనికి కూడా ప్రభుత్వం ఒప్పుకు నేటట్లులేదనీ దీనినిబట్టి ఆంధ్ర రాష్ట్ర సమస్యను నిరవధికంగా వాయిదా వేయుటే ప్రభుత్వ సంకల్పంగా స్పష్టపడుతున్నదని వారు చెప్పారు

70 మంది చేనేత పనివారల అరెస్టు

మద్రాసు, మే 18 నేడు ఉత్తర లీచిప్రాంతాన 40 మంది పైదాసేటలో 16 మంది వారిలో 4 స్త్రీలు 8 మంది పిల్లలు మైలాపూరులో 11 మంది చాళిపేటలో మరి కొందరు మొత్తం మీద దాదాపు 70 మంది చేనేత సత్యాగ్రహులను పోలీసులు అరెస్టు చేసిరి

33 వ రోజు విశేషాలు

మదరాసు, మే 18:

88 వ రోజు సత్యాగ్రహ ప్రదర్శనము చేయుటకుగాను మన్నే వెంకటకృష్ణయ్య గారి నాయకత్వాన బయలుదేరిన 11 మంది చెంగల్పట్టుజిల్లా చేనేత సత్యాగ్రహులజట్టును పోలీసులు సెకండ్‌లైన్ బీచ్‌వద్ద ఆటకాయించి అరెస్టుచేసి 'వాన్'లో తీసుకొని వెళ్లిరి కట్టా కనకయ్య పోలని రామమ్మ వి వలి మేలుగార్ల నాయకత్వాన నడచిన మరి మూడు జట్ల సత్యాగ్రహులను కూడా పోలీసులు అరెస్టుచేసి, తీసుకొని వెళ్లిరి సైనాబజారుగుండా వాపా సుబ్రహ్మణ్యం గారి నాయకత్వాన నడచిన జట్టును, మైలాపూరునుండి బయలుదేరిన మరొక జట్టును కూడా పోలీసులు యిలాగే అటకాయించి వాన్‌లో తీసుకుపోయారు సైదాపేటనుండి స్త్రీలు పురుషులు పసిపిల్లలు 60 మంది సత్యాగ్రహులు బయలుదేరగా వారినికూడా అరెస్టు చేశారు

నిన్న కే శంకరయ్య డి కె అళ్వదప్ప డి కె రామకృష్ణప్ప చింతా వెంకట్రామప్ప, పులిచర్ల కు దప్పగార్ల నాయకత్వాన నడచిన సత్యాగ్రహుల జట్టులను పోలీసులు అరెస్టుచేసి, రాత్రి 11 గంటలప్పుడు చెంగల్పటువద్ద నిర్జన ప్రదేశములో వదలి వేశారు నిన్న మెరీనాబీచిలో అరెస్టుచేసినవారిని రాత్రి 12 గంటలప్పుడు వదలివేశారు

మొన్న జరిగిన లాఠీఛార్జీలో దెబ్బలుతిన్న 10 ఏండ్ల బాలుడు యిద్దరు పురుషులు, యిద్దరు స్త్రీలు ఆస్పత్రిలో చికిత్సపొందుతున్నారు

చేనేత హర్తాళ్ సభలు

మద్రాసు, మే 18 ఈ 16 వ దినమన పేర్కొన్న గ్రామములలో జమీందారుగ సభలు జరిగినట్లును, చేనేత సత్యాగ్రహమును బలపరచుచూ ఒక తీర్మానమును, చేనేతసమస్యను సత్వరమే పరిష్కరించమని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వములను కోరుచూ మరొక తీర్మానమును చేసినట్లును తెంతి వార్తలు వచ్చినవి

గురజ గుంటూరు, మాచెర్ల, కేతవరం, మంగళగిరి రేపల్లె చింతలపూడి మోదుకూరు, పైపర్రు, ఇంటూరు, విడుగ్రోలు, ఆలూరు, ఈపురుపాలెం, జగ్గయ్యపేట, పోలవరం, పె

ఇంకను వేగంగా

గెవా పాన్ 33°

అయినా ఫైన్ గ్రెయిన్

★ ఇపుడు గెవార్ డీలర్లవద్ద దొరకును

Gevaert FILM

Allied Photographics Limited

అలయిడ్ ఫోటోగ్రాఫిక్సు లిమిటెడ్,
బొంబాయి కలకత్తా మద్రాసు

Finest FARM IMPLEMENTS IN THE World

MASSEY-HARRIS TRACTORS and IMPLEMENTS



విడిభాగములు వెంటనే దొరకును అమ్మకము తర్వాత సర్వీసు, సాంకేతిక సలహా యివ్వబడును

SOLE DISTRIBUTORS
RALLIS INDIA LIMITED
RALLI HOUSE, 320 LINGHI CHETTY St, MADRAS. 1.

స్టూలు గుంటూరు కృష్ణా తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలకు సబ్ డిస్ట్రిబ్యూటర్లు
వివపాముల సీతారామయ్య అండ్ కో,
పార్కు రోడ్డు విజయవాడ Telegrams "MAGNET"

FOR REFRIGERATION and AIR CONDITIONING

వర్తకులకు పరిశ్రమలకు
మిక్కిలి చౌకధరలో విక్రయించెదము

* REFRIGERANTS FREON, SO2, METHYL
* COMPRESSORS ELECTRIC MOTORS
* COPPER TUBING, CORKBOARD
* FITTINGS VALVES DEHYDRATORS
* TOOLS AND ACCESSORIES

ప్రపంచప్రఖ్యాతిగాంచిన
నిర్మాతలతయారు

Stockists
AHMED A. FAZELBHOY LTD.,
159/160 MOORE STREET, MADRAS. 1.
PHONE 55216 GRAM: STARLIT
FEDERALS 648

జర్మ్‌సకుటర్

తామర, గజ్జి, దద్దురోగము మరియు ఈ సంబంధమైన అన్ని చర్మవ్యాధులకు నిశ్చయమైన మందు
బట్టలకు మాలిన్యము వేయదు

ఎజంట్లు: సి. జె. షేత్ బందరు రోడ్డు మద్రాసు 1

ఆంధ్రవిజ్ఞాన యాత్రాసంఘ కార్యదర్శి వడ్డాది బాబీరాజాగారు విశాఖపట్టణంలో టంగుటూరి సూర్యకుమారిగారి సన్మాన సందర్భంలో దంతపు పెట్టెను, పీతాంబరమును బహూకరిస్తున్న దృశ్యం

ఆంధ్రసంస్కృతీ ప్రచారోద్యమము

విశాఖపట్టణం నుంచి విజ్ఞాన యాత్ర ప్రారంభం

(స్వకీయ విలేఖరి)

విశాఖ పట్టణము మే 16 ఆంధ్రుల విజ్ఞాన వాభివృద్ధికి దోహద మొసంగుటకున్న ఇతర కృషి చేసి సమర్థించిన సాంస్కృతికి భాగ్యమును పల్లెటి దిక్కులలోను భారత దేశమునందు యితర రాష్ట్రములకు ప్రదర్శించుటకున్నూ, శ్రీ నేటి విశ్వనాథం వడ్డాది బాబారాజు తియ్యాలి రామశర్మ, ఎ. వి. భాస్కరరావు గారలు ఆంధ్ర విజ్ఞాన యాత్రను సంకల్పించి యాత్రారంభమున ప్రధాన వారమును యీ పట్టణములో ఏర్పాటుచేసిరి గత శనివారం సాయంత్రము మద్రాసు లెజిస్లేటివ్ కవున్సిల్ అధ్యక్షులు ఆర్. వి. రామకృష్ణరాజుగారు యీ ఆంధ్ర విజ్ఞాన వారమునకు ప్రారంభోత్సవము జరిపిరి వారము రోజుల ఉత్సవములూ నిన్న ఉదయంతో సమాప్తి అయినవి లలితకళ లన్నిటిలోనూ పేరుప్రతిష్ఠలు సంపాదించిన కవులూ గాయకులు భరత నాట్యాచార్యులూ కార్యక్రమంలో పాల్గొనిరి కళాప్రపూర్ణ వ్యాకరం వెంకటస్వామినాయుడు, కవిసామ్రాట్ట విశ్వనాథ సత్యనారాయణ గారలు సుప్రసిద్ధ నటులు-శ్రీ వేమూరి నాగయ్య తాండవకృష్ణ పింగళి లక్ష్మీకాంతం, శ్రీమతి ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ ఆంధ్ర గాన కోకిల శ్రీమతి టంగుటూరి సూర్యకుమారి, కూరేపల్లి రామచంద్రశాస్త్రిగారలు యీ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యులు

శ్రీ నేటి విశ్వనాథంగారు విజ్ఞాన యాత్రికులకు స్వాగతమిచ్చిరి రామకృష్ణరాజుగారు విజ్ఞాన యాత్రికు ప్రారంభోత్సవము చేయుచూ ఆంధ్రుల ఔన్నత్యమూ, సంస్కృతిని-ఖండ ఖండాంతరముల యందూ-ప్రదర్శించి కీర్తి గడించవలెననిరి కేంద్ర ప్రభుత్వము యేర్పాటు చేసిన కేంద్రగాన పరిషత్‌లో ఆంధ్రుల సంగీత ప్రాబల్యతకు-స్థానము లేకపోవుట శోచనీయమనిరి ప్రస్తుత రాజకీయ వాతావరణములో ఇదివరలో ప్రభువులు కళలను పోషించిన భారమును-ప్రజలూ, ప్రభుత్వమూ వహింప వలెననిరి

వేమూరి నాగయ్యగారు కళలకు భాషా పరిమితులు యేర్పాటు చేసి సంకుచిత దృష్టితో కళలను ఆదరించ వలెనను కొనుట పొరపాటనిరి దక్షిణాత్యులు కళలను పోషించునట్లు లలితకళా ప్రవీణులను ఆదరించి నట్లు కానీ-తెలుగు ప్రజలు ఆదరించక పోవటము శోచనీయ మనిరి

రాత్రి మల్లాది సోదరులు "హరిశ్చంద్ర" నాటకమును శ్రీ వేమూరి నాగయ్యగారి అధ్యక్షతను ప్రదర్శించిరి

ఆదివారం ఉదయము విశ్వనాథ సత్యనారాయణగారి అధ్యక్షతను కవితాగోష్ఠి జరిగినది శ్రీ యుతులు దివాకర్ల వెంకటావధాని, దివాకర్ల-రామమూర్తి మల్లాది శివరాము గారలు గోష్ఠిలో పాల్గొనిరి సోమవారం ఉదయం శ్రీ పింగళి లక్ష్మీకాంతము గారిఅధ్యక్షతను కవితాగోష్ఠి జరిగినది లక్ష్మీకాంతంగారు తెలుగు భాషకు ప్రయోగము నందు పరిమితి వున్నదనియూ-సంస్కృతము అధ్యాత్మిక, కవితా, వేదాంతాది విషయములలో - అంతరులు అందుకొనుటకు-ఎలా తోడ్పడుతుందో ఉదహరించిరి తెలుగు భాష పరిమితులు జాటి పోవుటకు సంస్కృత మవసరమని చెప్పిరి

సాయంత్రము శ్రీ డాక్టరు వడ్డాది కృష్ణారావుగారి పుత్రికలు కుమారి ఉమ కుమారి సుమితి, కుమారి సుగుణ భరతనాట్య ప్రదర్శనము చేసిరి

టి. సూర్యకుమారిగారికి విశాఖపౌరుల సన్మానం

విశాఖపట్టణం మే 15 ఇచ్చట జరుగుచున్న 'ఆంధ్రప్రశస్తి' ప్రచారోత్సవముల సందర్భమున ఉత్సవ నిర్వాహకులు పుర ప్రముఖులు టంగుటూరి సూర్యకుమారిగారిని సన్మానించిరి సభకు శ్రీ నేటి విశ్వనాథం గారు అధ్యక్షత వహించిరి ఆహ్వాన సంఘము వారి పక్షమున వడ్డాది బాబారాజుగారు గాయకురాలికి దంతఖచిత పేటిక పీతాంబరములు కుంకుమ పసుపు, ఫల పుష్పములు సమర్పించిరి సభకు జిల్లాకలెక్టరు బి. కె. రావు, వారిపతి బి. ఎస్. కళ్యాణరావు వారి సతీగారలు విస్సా అప్పారావు లెఫ్టినెంట్ కర్నల్ రమణారావుగార్లు తిరిగి ప్రముఖులు హాజరైరి సూర్యకుమారిగారు 4 గంటలకాలము కచ్చేరీ జరిపి సభికుల నానందింపచేసిరి తాండవకృష్ణగారు సూర్యకుమారిగారి గాయకళా నైపుణ్యము శ్లాఘించుచూ, ఆమె ఆంధ్రులకు కావలసిన సంగీతమును అందచేయ గలిగినదనిరి సన్మానమునకు కృతజ్ఞత వెల్లడించుచూ సూర్యకుమారిగారు తా నింకను సంగీతములో కృషిసలిపి తాను నేర్చిన ఈ కళను ప్రజోపయోగార్థము వినియోగించెదనని ఊటుకూరి లక్ష్మీకాంతమ్మగారు సూర్యకుమారిగారిని ఆశీర్వదించిరి (స్వ. వి.)

శ్రీకాకుళం జిల్లాకాంగ్రెసు రద్దు తీర్మానము అక్రమం

జిల్లా కాంగ్రెసుసభ్యుల సమావేశ ఖండన

శ్రీకాకుళం, మే 14 ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు ఉపాధ్యక్షుడు గొట్టిపాటి బ్రహ్మయ్య గారు నేడు జరిగిన జిల్లా కాంగ్రెసు సభ్యుల సమావేశమునకు అధ్యక్షత వహించిరి సభకు జిల్లా బోర్డు అధ్యక్షుడు రొక్కం లక్ష్మీనరసింహం రొక్కం రామమూర్తి, గోవ సీతారామస్వామి, ప్రదేశ్ కాంగ్రెసు సంయుక్త కార్యదర్శి తెండిమార్కన్న గేదెల చంద్రయ్య, పుల్లెల సీతారామయ్య పొట్నూరు స్వామిబాబు, పెదింటి రామస్వామి ఎం. విరమణారావు, కొప్పిశెట్టి రామమూర్తి వాయుడుగారలు తదితర ప్రముఖులుహాజరై కాంగ్రెసులో విశ్వసత్యమును సాధించు ప్రయత్నములో ప్రజలు పూర్తిగా సహకరించవలెనని బసుమర్తి వీరభద్రస్వామిగారు పలికిరి కాంగ్రెసు సంపనుండి వ్యక్తులు వైదొలిగినంత మాత్రమున మాతృసంస్థ అంతరించబోదని గరిమెళ్ల కుమారస్వామిగారు వుపన్యసించిరి బ్రహ్మయ్య గారు తమ వుపన్యాసములలో స్వాతంత్ర్యము వచ్చిన 4 రి ఏండ్లలో కాంగ్రెసు ప్రభుత్వమువారు మరి ఏ ఇతర దేశమువారి కృషిని తీసిపోని విధముగా ఫలితమును సాధించి యున్నారనిరి కంట్రోళ్ల విషయమై పైడికన్నయ్యగారు చేసిన ప్రశ్నకు సమాధాన మిచ్చుచూ నోగడ కంట్రోళ్లను తొలగించివప్పుడు ఏర్పడిన పరిస్థితులదృష్ట్యా యిప్పుడు వానిని అమలులో వు చుకోవ్పుటలేవని బ్రహ్మయ్యగారు చెప్పిరి ప్రజా పార్టీవారి ప్రచార మువలన లొంగిపోవద్దనిప్రజలను హెచ్చరించుచూ అభివారు ఒక తీర్మానము చేసిరి జిల్లాకాంగ్రెసు కార్యాలయమూ, అస్తిపాస్తులు, రికార్డులు, ఎంపు ఉపాధ్యక్షుడు కన్నేపల్లి మార్కండేయ శర్మగారికి అప్పగింత పెట్టక వ్యతిరేక ప్రచారము కొనసాగించు చున్న గొతులచ్చన్నగారి చర్యను నిరసించుచూ వారొక తీర్మానము చేసిరి శ్రీకాకుళం జిల్లా కాంగ్రెసు రద్దయినట్లు కొందరు గావించిన ప్రకటన అసత్యము, అక్రమమని తెలుపుచూ మరొక తీర్మానము చేసిరి (స్వ. వి.)

శ్రీకాకుళంజిల్లా హైస్కూలు ఉపాధ్యాయుల ప్రథమ సమావేశం

శ్రీకాకుళం, మే 14: ఈ జిల్లా హైస్కూలు ఉపాధ్యాయుల ప్రథమ సమావేశము నిన్న ఇచ్చట మునిసిపల్ హైస్కూలులో డా॥ చేకుమల్ల రామారావుగారి అధ్యక్షతను జరిగినది మునిసిపల్ చైర్మన్ డా॥ గైడి వెంకట్రావు నాయుడుగారు పతాక ప్రతిష్ఠ గావించిరి ఆహ్వాన సంఘము తిరుపున అబ్దుల్ రవూఫ్ సాహెబ్‌గారు సభికులకు స్వాగతమిచ్చిరి జిల్లాబోర్డు అధ్యక్షుడు రొక్కం లక్ష్మీ నరసింహంగారు ప్రసంగించుచూ జిల్లా బోర్డు ఆర్థిక పరిస్థితిని వివరించిరి ఉపాధ్యాయుల వేతనముల పెంపు విషయములో చేయగలిగినది చేసెదమనిరి సభాధ్యక్షుడు రామారావుగారు తమ ప్రసంగములో కడుపునిండని ఉపాధ్యాయుడు తపపైగల గురుతరబాధ్యతను నిర్వహించవలెనని (స్వ. వి.)

బందరు సబ్‌జడ్జీ బదిలీ

వైశ్యసమాజంవారి వీడ్కోలు సన్మానం

బందరు, మే 14 బందరు సబ్‌జడ్జిగారైన వి. రంగనాథంచెట్టిగారు శ్రీకాకుళం జిల్లాకు జిల్లా మేజిస్ట్రేటుగా వెళ్లు సందర్భమున శ్రీ లక్ష్మీనృసింహస్వామియాజి వైశ్యసమాజ సభ్యులు నిన్న సాయంకాలము సమాజము హాలునందు వీడ్కోలు ఏర్పాటును జరిపిరి సభకు రిటైర్డు సబుజడ్జి శ్రీ కె. జి. బాబూరావుగారు అధ్యక్షత వహించిరి సమాజమువారు చెట్టిగారికి వీడ్కోలు పత్రము సమర్పించిరి శ్రీయుతులు కె. వి. రమణయ్యనాయుడు, కె. నరసింహమూర్తి వి. అప్పయ్యశాస్త్రి, యం. దయానిధి, యం. యల్. నారాయణ, కాశీనరసింహారావుగార్లు చెట్టిగారి ప్రజాసేవను గురించి ప్రశంసించి ఉన్నత ఉద్యోగములకు ప్రమోషన్ అయినందుకు అభినందించిరి కళావధాని దోమా వెంకటస్వామి గుప్తగారు చెట్టిగారిని గురించి ప్రశంసాపాత్ర ములను పద్యరూపమున చెప్పిరి శ్రీ చెట్టిగారు మిత్రులు తమను గురించి ఆదరణగా పల్కిన వాక్యములకు కృతజ్ఞత తెల్పుతూ, వైశ్యుల వ్యాపారములో అరిటేరినవారనియు, తాని వారికి వాణిజ్య విద్య నేర్పుకొన ప్రత్యేక అవసరమున్నదని హెచ్చరించిరి

తెనాలి బ్యాంకులో రు 4 వేల పైగా చోరీ

ఇద్దరు బ్యాంకు ఉద్యోగుల అరెస్టు

తెనాలి మే 17 గత ఆదివారము నాటి రాత్రి ఇచ్చట గుంటూరు జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకులో రు 4886-14 0నగదు అపహరించ బడింది ఎవరో మారు తాళములు వుపయోగించి, 'గోద్రెజ్' వీరువాలోని ఈ మొత్తాన్ని అపహరించారు బ్యాంకును రాత్రి వేళల కాపలా కాచే వానిని, ఒక డిస్పాచింగ్ గుమాస్తాను పోలీసులు అరెస్టు చేశారు (స్వ. వి.)

విశాఖజిల్లాలో మాంగనీస్ లభ్యం

విశాఖజిల్లాలో చీపురుపల్లి రైల్వేస్టేషను చుట్టుపట్ల మాంగనీస్‌లోహం లభ్యం కావడాన్ని గురించి పరిశోధించిన ఇండియా ప్రభుత్వోద్యోగి ఎస్. కృష్ణస్వామిగారు, ఈ లోహపదార్థం గర్భాంలో ఎక్కువగ వున్నదనీ తిక్కినచోట్ల అవ్వటచ్చట కొద్దిగా గలదనీ తమ నివేదికలో తెలిపిరి విశాఖజిల్లా కోడూరు ప్రాంతాలలో ఇది విశేషంగా లభించగలదని తెలిపిరి

పశ్చిమ గోదావరి జిల్లా కాంగ్రెస్ సంఘ సమావేశం

కొమ్మారెడ్డి సుబ్బతాతరాజు ప్రభృతులపై క్రమశిక్షణ చర్య

భీమవరం, మే 17 పశ్చిమగోదావరి జిల్లా కాంగ్రెసు సంఘ సమావేశం నిన్న యిచ్చట అల్లూరి సత్యనారాయణ రాజుగారి అధ్యక్షతన జరిగింది

జమాఖర్చు లెఖ్ఖలను ఆమోదించిన పిమ్మట సభవారు ఆయా ఉపఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థికి వ్యతిరేకంగా వ్యవహరించిన కొమ్మారెడ్డి సూర్యనారాయ గొట్టుముక్కల రామచంద్రరాజు, భూపతిరాజు సుబ్బతాతరాజు ప్రభృతులపై క్రమశిక్షణ చర్య గైకొన, వారిని కాంగ్రెస్‌నుండి బహిష్కరించ వలసినదిగా రాష్ట్ర కాంగ్రెసు సంఘమునకు శిఫార్సు చేస్తూ, ఏకగ్రీవ గా తీర్మానించారు ఏలూరు పట్టణ కాంగ్రెసు సంఘమును, కొవ్వూరు తాలూకా కాంగ్రెసు సంఘమును రద్దుచేస్తు వాటి స్థానే తాత్కాలిక సంఘములను యేర్పాటు చేయుటకు తీర్మానించారు వ్యవసాయ కూలీ సంఘాల ద్వారాగానీ, సహకార సంఘాల ద్వారాగాని బంజరు భూములను భూమిలేని బీదవారికి యిప్పించాలని జాలిపట్నం జమీందారుకు రైతులకు మధ్య సమాధానం తుదుర్చాలని రాజకీయ బాధితులకు భూములను త్వరత్వరగా మంజూరు చేయించాలని ప్రభుత్వాన్ని కోరుతూ మరియొక తీర్మానము చేశారు

జిలా రాజకీయ బాధితుల సమావేశాన్ని జూన్ రెండవ వారంలో ఇక్కడ డా॥ మూర్వూరి రంగయ్యగారి అధ్యక్షతన జరుపుటకు నిశ్చయించిరు

తుంగభద్రా ప్రాజెక్టు

పైఏడాదికే పంటకు నీరు: చీఫ్ ఇంజనీర్ ఆశాభావం

బళ్ళారి మే 16 తుంగభద్రా ప్రాజెక్టు పని చాలా అల్ప వ్యవధిలోనే పూర్తి కాగలదనీ పైఏడాది లోగా కృష్ణాలోయలో అదనపు పంటకు ఈ ప్రాజెక్టు ద్వారా నీటి సరఫరా జరిగే అవకాశం వున్నదనీ, తుంగభద్రా ప్రాజెక్టు చీఫ్ ఇంజనీరు ఎం. ఎస్. తిరుమలై అయ్యంగారు నేడిక్కడ జిల్లా ఉపన్యాస సందర్భంలో అన్నారు విద్యుదుత్పత్తికి సంబంధించిన సర్క్యూటు హౌస్‌కు శంకుస్థాపన చేయ పబ్లిక్ వర్క్సు శాఖమంత్రి ఎం. భక్తవత్సలంగారు ఇచ్చటికి వచ్చివున్నారు శంకుస్థాపన సందర్భములో 'సర్క్యూట్ హౌస్ నిర్మాణముతుంగభద్రా ప్రాజెక్టులో అతి ప్రధానమైన ఘటమని తెలియజేశారు విద్యుదుత్పత్తి అవకాశములను వినియోగించుటయే ప్రధాన కర్తవ్యమని ప్రతి ఒకరును అంగీకరించి వున్నందున తుంగభద్రా ప్రాజెక్టు పనుల విషయములో ప్రభుత్వాధికారులలో ప్రతివారును అత్యధిక శ్రద్ధను కనుపరచి, ఇతి పెద్ద 'డాము' యితి తక్కువ కాలములో పూర్తి చేయుచుటకు అవకాశము కల్పించి నందుకు తిరుమలైఅయ్యంగారువర్గించిరి తుంగభద్రాప్రాజెక్టుపని నిజానికి 1945లోఆరంభమైనప్పటికీ హైదరాబాదులో అప్పుడున్న పరిస్థితుల మూలంగా 1949 లో గానీ తొలిపని జరగటానికి వీలులేక పోయిందనీ అప్పటినుండి పని చాలా చురుకుగా జరుగుచున్నదనీ అయ్యంగారు అన్నారు

'అమెరికన్ ఇంజనీరింగ్ న్యూసు రికార్డు' అనే పత్రికలో తుంగభద్రా ప్రాజెక్టును గూర్చిన ప్రశంసా పూర్వకమైన వ్యాసభాగాలను అయ్యంగారు చదివి వినిపించారు ఉత్తమ శ్రేణికి చెందిన ఆ ఇంజనీర్ల మన్ననలకు ప్రాజెక్టు నిర్మాణక్రమం పాత్రమైనందుకు అయ్యంగారు తమ హర్షాన్ని వెలిబుచ్చారు

తుంగభద్రాలోయ క్షామ పీడితమై మరేయాకు ఆటపట్టయిన ప్రదేశమనీ ఇక్కడ చదరపు మైలుకు 166 మంది ప్రాణులైన నివసించటం లేదని ఇప్పుడు ప్రాజెక్టు పనులు చేస్తున్న నిపుణులలో హెచ్చుమంది కావేరీ భవాని లోయల నుంచివచ్చినవారనీ, కూలీలు మొదలైనవారు మద్రాసు, హైదరాబాదుల నుండి 50 వచ్చినవారని అయ్యంగారు తెలియచేశారు ఇప్పటివరకు 90లక్షలఘనపుటడుగుల మేరకు తాపీపని జరిగినదనీ ఇక తాము 'హైహెడ్ గేటు' వుపయోగించిన నీరు ప్రవహించే 'స్పిల్ వే' గేటులనిర్మాణానికి పూనుకోబోతున్నామని అందుకు కావలసినపరికరముల తయారీకి ఏర్పాట్లు జరుగుచున్నాయని కూడా అన్నారు

పంటకాలువ కొండల నడుమగా ప్రవహించవలసియున్నందున, దానిని త్రవ్వి చదుటలో ఎంతో చాకచక్యం అవసరమనీ, లోయలకు అడ్డంగా మరి కొన్ని చిన్న చిన్న డాములు, నీటి వంతెనలు, మహోన్నతమైన గట్టులు, అగాధంగా తోలిచిన కొండచార్లు, తాపీ పనిచేసిన కాలువగట్టులో, తూములు నిర్మించవలసి వుంటుందని అయ్యంగారు తెలియచేశారు

జులైనుండి పంటకు నీరు భక్తవత్సలంగారి ప్రకటన

మదరాసు మే 18 పబ్లిక్ వర్క్సు మంత్రి ఎం. భక్తవత్సలంగారు నేడు హోస్పేటనుండి మరలి వచ్చిరి అచట తుంగభద్రా ప్రాజెక్టుకు సంబంధించిన సర్క్యూటు హౌసు తెరచితమనియు జులయినెలనుండి పంటలకు ఈప్రాజెక్టుక్రింద నీరు పస్లయి కొగలదనియు తెలిపిరి నిర్మాణంలో మొదటి దశ పూర్తి అయేసరికి 2 గ్రామాలు నీట మునుగునని జూను నెల నాటికి బళ్ళగ్రామం మునుగును కనుక అందలి ప్రజలందరికి 50 మైళ్లదూరమున వేరొకచోట నివాసము లేర్పరచిరని తెలిపిరి

మౌలానా ఆజాద్ యూరప్ ప్రయాణం

బొంబైకి ఆగమనం

బొంబై మే 18 విద్యామంత్రి మౌలానా ఆజాద్ గారు నేడు ఢిల్లీ నుంచి విమానంలో ఇక్కడికి వచ్చారు వీరు విద్యాశాఖ సలహాదారు హుమయున్ కబీర్ గారితోకలసి రేపు విమానంలో యూరప్‌కు ప్రయాణమై వెళ్లుతున్నారు

అభినవ వామన మూర్తి మరణం

—(o)—

57 ఏళ్ల వయస్సు 2అ 11అం ఎత్తుగల వింతాకారం

కదిరి మే 16: అనంతపుర జిల్లా నివాసి వామనమూర్తి శ్రీ అప్పోజీరావు గారు 57 వయేట స్వర్గస్థులైనారని తెల్పుటకు విచారిస్తున్నాము ఇంత వయస్సున్నా వీరి పొడవు 2 అ 11 అ గుళముల బరువు 24 పౌనుల మాత్రమే వీరి పొట్టితనము ప్రపంచ అద్భుతములలో ఒకటిగా పరిగణించబడింది విచిత్రజంతువులశబ్దాలను మానవులశబ్దాలను అనుకరించి పలుకుటలో ప్రవీణులు యావద్భారతమేగాక విదేశములలోగూడ వర్ణించి బంగారు పతకములను పొందారు (స్వ. వి.)

హైదరాబాదులో గాలివాన బీభత్సం

విమానాశ్రయంలో ఇంజనీరు మరణం

హైదరాబాదు మే 17 ఇవాళ మధ్యాహ్నం హైదరాబాదు నీవార్లలోని లీగం పేటలో చెవులు బద్దలయ్యే ఉరుములతో పెద గాలివాన ప్రారంభమైంది మరు నిమిషానికి కుండపోతగా వానపురవ మొదలుపెట్టి దివరకువడగండ్లవానకురూపుదాలిగింది ఈ పెను వాన దెబ్బకు లీగంపేట విమానాశ్రయం కంపించిపోయింది అందలి కట్టడాలన్నీ కూడా ఊగిసలాడినవి కొత్త పాకలకు అనుకొనివున్న ఇంజనీరింగు ఆఫీసులు చాలా దెబ్బతిన్నవి పాకల్లో ఒకదానికుండిన పెద్ద ఇనుపకలుపు ఎగిరివచ్చి అక్కడనే వున్న ఇంజనీయరు సి. శె. పాలుగారిమీద అమాంతం పడింది దానితో ఆయన వెంటనే చనిపోయాడు ఆయనతోపాటే ఉండిన వరసింహుడనే పనివాడుకూడ అలాగే ప్రాణాలు కోలుపోయాడు ఇంకొకడికి బలమైన గాయాలు తగిలినవి అతని పరిస్థితి ప్రమాదకరంగా ఉంది

వచ్చేనెల నేపాల్‌కు నెహ్రూ ప్రయాణం

ఖట్మాండు మే 18 ప్రధాని నెహ్రూ జూన్ 16 వ తేదీన నేపాల్ ప్రభుత్వాహ్వానంపై ఖట్మాండూకు వస్తున్నట్లు నేడు ఇక్కడ తెలియవచ్చింది

మదరాసు ధరలు

మదరాసు మే 18

ఉ గాడు వెండి వేలి మట్టాన్ని 1 గ ఉ నవరత్న 1 కి విద్యుదుత్పన్నపేల్పులతోపనకు	రు 80 5 0
పెట్రోలంగాడు రుం	118 8 0 మూడ ం గాడు
116 8 0 పీపాపెంటి రుం	100 8 (రెడి)
206 0 0 పెంటి రుం 1 8 2 1 6	
వేరుశనగ (531 పౌ 1 8 ఎక్సుకోస్టా గిడ గుండు పెపిన్ పేల్పులతోపనకు)	కొ రిది
కొబ్బరి నూనె	250 0 0
కంది	రు 239 241
పేరుశనగనూనె ఎక్సుపెలర్ లో 9% నామినల్ (500 పౌ)	రు 471 8 0 రవుస్
పెరాయి మూడ (37½ పౌనుల గం ఉన్నా)	ఒకటికి
కిరాణా	రు 40 0 9
కొరకడ	రు. 39-12-9

ఆముదం

500 పౌనుల గం తాడువ ఒకటికి	
తిరువన్నూర్	రు. 535 0 0
పర్వారావుపేట	రు 550 0 0

ఇ పౌండ్ పెండ్ పదార్థ రు 99 5-9

బొంబై వెండి బంగారు మార్కెట్

బొంబై, మే 18 నేటి మధ్యాహ్నం 2 గం॥కు బొంబై వెండి బంగారు మార్కెటు ధరలు ఈ విధంగా ఉన్నవి వెండి (100 తు) రు 208-4 0, బంగారు (తు)రు 116 13 0, నవర్సు 1 8 రు 79 10-0

ఫ్రెంచి ఓడలో మందుగుండు సామగ్రి ప్రేలుడు

సైగాన్, మే 18 టాంకులను మించుచున్న ఫ్రెంచి నౌక 'ఆడోర్'లో మందుగుండు సామగ్రి ప్రేలినందున 80 మంది మరణించడమూ, 100 మంది గాయపడడమూ సంభవించింది ఈప్రమాదం అన్నాం రాష్ట్రతీరలో సైగాన్‌కు 180 మైళ్ల దూరాన్యంగా జరిగినట్లు ఫ్రెంచి ప్రకటన తెలియజేస్తున్నది ఓడమీద మొత్తం 900 మంది సైనికులు వున్నారు.

ప్రకటన

ఆదివత్యం అను మా కొట్టు

సమస్తా 15 రోజులక్రితం బాకీలు వసూలు చేయుటకు 'రిగాదా' పుస్తకములో సహా వెళ్లి ఇంతవరకు జాడ లేదు. కాబట్టి మా కాతాదారు లెవరైనను మాకు చెల్లింపు వలసియున్న డబ్బు అతనికి ఇవ్వకూడదు అట్లు ఇచ్చియున్నచో, మా బాధ్యత ఎంతమాత్రము ఉండబోదని ఇందుమూలముగా హెచ్చరించుచున్నాము ఇట్లు

నేరెళ్ల లక్ష్మీనరస్యయ్య
వర్తకుడు, ఓరుగల్లు

కావలసినది చూచుచున్నది

అరుణా
కళ్ళకేయ రోగనివారిణి

తనకు ప్రియమైన పత్రికలో తనవలె కష్టపడుచున్న స్త్రీలను "అరుణా" కో ఉపకార మొనరించుచున్నట్లు తలచి దానిని సేవించవలసియున్నది

ఆయుర్వేదాశ్రమం లిమిటెడ్
మదరాసు 17.

రిన్‌రాన్
తాంబూల మాత్రలు

RINTAN
MADRAS
Mfrs: UNIVERSAL CHEMICAL INDUSTRIES, MADRAS.

సుందర సీమనుండి బహుమతులు

మైసూరు చందనపు సబ్బు

స్నానపు బిళ్లలు

మైసూరు సిల్కులు

మైసూరు ఫర్నిచరు



సుందరమైన ప్రదర్శనము

మిక్కిలి సొగసైన సిల్కులు, మనోహరమగు సబ్బులు, టాయిలెట్ వస్తువులు, మంచి పనితనము గల ఫర్నిచరు, లెక్కలేనన్ని యితర వస్తువులు కలవు అన్నియు గొప్ప రకమునకు చెందినవి మీ కేది కొన్నను, మీ ధనమునకు శ్రేష్ఠమైన ప్రతిఫలము పొందగలరు

మైసూరు అసేక సామానులను తయారు చేయును - అయితే ప్రతిదానిలోనే ఉత్తమమైనవే చేయును

సంగీతము ప్రేమకు దోహదము ఎట్లా?

బాబుల్ (హిందీ)

చిత్రం చూచి
సర్గిస్, దిలీప్ కుమార్లను వినండి
ఇపుడు 50-వరోజు నడుస్తున్నది
మద్రాసు వెల్లింగ్టన్‌లో

ప్రకటన

విజయవాడ మునిసిపల్ పరిహద్దులలో

పబ్లిసిటిని గురించిన విషయమై -

ఇందుమూలమున తెలియపరచునది

దేమనగా, 1951 వ సంవత్సరం ఫిబ్రవరి నెల కృష్ణా జిల్లా ఎక్స్ట్రా అర్డినరీ గజెట్ పబ్లిసిటిలో విజయవాడ మునిసిపాలిటీ వారుచేసిన ప్రచురణ ప్రకారం విజయవాడ మునిసిపాలిటీవారు 15—8—1951 వ తేదీన చేసిన వేలములో విజయవాడ మునిసిపల్ పరిహద్దులలో 1 4-1951 నుంచి 31 3-1952 వరకు చేయబడు "అడ్వర్టయిజుమెంట్లు హోర్డింగులు వగైరాలపైన ఫీజు వసూలు చేసుకొనుహక్కు" వాపాటపైన కొట్టివేయబడింది కాబట్టి విజయవాడ మునిసిపల్ పరిహద్దులలో చేయబడు అడ్వర్టయిజుమెంట్లుమున్న హోర్డింగులు వగైరాలకున్నూ ఇదివరకు అడుగు 1-కి సంవత్సరమునకు రు 30/-ల చొప్పున పైన పొందుపరిచిన పాట షరతుల ప్రకారం ఫీజు వాటు వెల్లించి వాపల్ మీరు లైసెన్సు పొందవలెను అటుల ఫీజు వెల్లించకుండా చేయబడు అక్రమ అడ్వర్టయిజుమెంట్లుకు, హోర్డింగులు వగైరాలకు వాటి యజమానులపైన క్రమపద్ధతి తీసుకోబడునని యిందుకు సంబంధించినవారందరికిన్నీ ఇందుమూలముగా హెచ్చరిక చేయడమైనది

ఈ సందర్భములో కావలసిన వివరములు మా ఆఫీసులో తెలియనగును

విజయవాడ. 3 4-51 — పచ్చవ పాపయ్య, (పబ్లిసిటీ డిపార్టుమెంటు) పోస్టుబాక్సు నెం 11 రు

ఓవర్సీర్ తరగతి

గవర్నమెంటు పరీక్షకు తయారగుటకు ఒక సంవత్సరపు ఓవర్సీర్ కోర్సు 18 6 51 నుండి ప్రారంభమగును ఎస్ ఎస్ ఎల్ సీలు (ప్యాసయినవారు, తప్పినవారున్ను) దరఖాస్తులు పంపుకొ వచ్చును ప్రాస్పెక్టసుకు, దరఖాస్తుఫారములకు మణియార్డరు ద్వారా ఒకరూపాయ పంపడి ప్రిన్సిపాల్, మద్రాస్ కాలేజి, మద్రాసు 2

కావలెను

శేషారెడ్డి హైస్కూల్, జేతంచెర్ల (కర్నూలు జిల్లా)

ఈక్రింద సమీపదుపరిచిన ఖాయపు పదవులకు కరస్పాండెంటుగారికి 31—5—51 తేదీ లోపల చేరునటుల, తగు అర్హతలు గల వారినుండి దరఖాస్తులు కోరడమయినది

1 ఒక తెలుగు పిస్టరీ బి టి, లేక బి యిడి
2 రెండు తెలుగు సెకండరి గ్రేడు ట్రైయిండువారు
3 ఒక హిందీ పండితుడు - రాష్ట్రభాషా విశారద-ప్రచారక్ ట్రెయినింగుతోసహా
4 ఒక తెలుగు పుడ్ వర్కు క్రాఫ్టు యిన్‌స్ట్రక్టర్
5 ఒక ఫిజికల్ ట్రెయినింగు యిన్‌స్ట్రక్టర్-జె యం సి యే ట్రెయిండు మాస్టరు గ్రేడు
6 ఒక తెలుగు విద్యార్థి పండితుడు
7 ఒక డ్రాయింగు మాస్టర్ హయ్యరుగ్రేడు-టి టి సి తో సహా

జీతములు, డియర్‌నెస్ అలవెన్సు ఇంటి బాడుగలు, గవర్నమెంటువారి స్కేలులను అనుసరించి యివ్వబడును

రిటైర్డు ఉపాధ్యాయులు కూడ దరఖాస్తులు పంపుకోవచ్చును

ఇ. కే. వెంకటేశన్ బి ఏ, 18-5-51 కరస్పాండెంటు

క్రిక్కిరిసిన 11-వ వారము
జనతా టాకీస్‌లో (పల్లవరం)
సంసారం
(ప్రజలు కోరినందున
రోజూ 3 ఆటలు మ 2 సా 6 రా 10 గం

పెట్టరు ఇంజన్లు
కిర్లాస్కరు పంపులు
స్పేరు పార్టులకు
సర్వీసింగులకు
— మూకు గ్రాయండి —
వినపాముల
సీతారామయ్య & కంపెనీ,
పోస్టు బాక్సు - 77, పార్కు రోడ్డు,
— విజయవాడ —

ఆంధ్ర సైన్యాన్ని దొమివియనుకు పిజ టు:
కే పి. నారాయణరావు అండ్ బ్రదర్సు తెలివాడ

రాష్ట్రవార్తలు

విశాఖపట్నం

ఇటీవల ఇచ్చట గణగళ్ల ఎర్రయ్యనారాయణగారి అధ్యక్షతను వారియింట ఓడబలిజ కులస్థులు సమావేశమై, ఒక సంఘముగా నేర్పడిరి ఈ సంఘముద్వారా ఓడబలిజల ఆర్థిక సాంఘిక విద్యా పురోభివృద్ధులకు కృషి చేయ తీర్మానించుకొనిరి

జగత్యాల

బాపెట్టి హనుమాన్లుగారి అధ్యక్షతను ఇటీవల జరిగిన సమావేశములో తాత్కాలిక గ్రామ సేవాసంఘ కార్యనిర్వాహక వర్గ ఎన్నికలు జరిగినవి అధ్యక్షుడుగా కాసుమ శివరాజుగుప్త ఉపాధ్యక్షుడుగా జవ్వాజి మల్లేశం, కార్యదర్శిగా డి పురుషోత్తం, సహాయ కార్యదర్శిగా కైలాసపతి, సభ్యులుగా మరి 21 మంది ఎన్నికైరి —

తుని

ఈ ఫిబ్రవరి చేనేతకాంగ్రెసు సేవకులసభ సీతారామపురంలో ఈ 7 వ బల్లా వీరభద్రుడుగారి అధ్యక్షతను సమావేశమై పవనడుగుల అప్పారావుగారు సభను ప్రారంభించుగా, చేనేతి ఎత్యాగ్రహులను మద్రాసులో కోటవరకాపా పోలీసుల చర్యను నిరసించిరి మద్రాసులో జరుగు చేనేత సత్యాగ్రహమును బలపరచుచూ ఒక తీర్మానము తమ సంఘీయులకై చౌకవెలల డిపోను పాపించమని ప్రభుత్వమును వేడుచూ మరొక తీర్మానము గావించిరి

పామర్రు

సమీపమునగల విద్యావనములో ఈ 8 నుండి 11 వరకు హైదరాబాదు ఆంధ్ర సారస్వత పరిషత్ వారి తెలుగుపరీక్షలు జరిగినవి ఆ సందర్భములో యలమించిలి వెంకటేశ్వరరావుగారి అధ్యక్షతను జరిగినసభలో పరీక్షల పర్యవేక్షకుడు శ్రీహరి రాధాకృష్ణమూర్తిగారు ఆంధ్ర సారస్వత పరిషత్తు స్థాపనోద్దేశములు, ఆ సంస్థ చేసిన కృషిని వివరించిరి మిక్కిలిశేని సుబ్బారావు యలమంచిలి పాంబళివీరావు ప్రభృతులు సభకు హాజరైరి

బందరు

మూబాయడుపేటలో వ్యాపారస్తులు, భక్తులు ఈవిడాది జరిపించిన శ్రీరామనవమి వుత్సవములు ఈ 8 తో అంతిమమైనవి వాటి రాత్రి మూవురి కొల్లయ్యగారి కుమారులు (10 7 రు సంగీత కచేరి బాలురు మున్గురు) గాంధీ జీవితమును బుర్రకథగా చెప్పిరి

విజయనగరం

ఈ పట్టణ హరిజనసంఘ కార్యవర్గంవారు యీ 8 వ తేదీన శ్రీ గోకాతి మల్లయ్యగారి అధ్యక్షతను సమావేశమై పసుమర్తి వీరభద్రస్వామి (విజయనగరం) గారు రాష్ట్రకాంగ్రెస్ సంఘ పుపాధ్యక్షులుగను, పూసపాటి మాధవవర్మరాజుగారు కార్యవర్గ సభ్యులుగను ఎన్నికైనందుకు వారిని అభినందించుచు తీర్మానించిరి

రాష్ట్రకాంగ్రెస్ సంఘ కార్యవర్గంలో హరిజన సభ్యుణ్ణిగూడా కోఆప్టుచేయాలని అధ్యక్షులు ఎస్ సంజీవిరెడ్డిగారిని కోరుచూ మరొక తీర్మానంచేసిరి

ఇచ్చటి యీ 11 వ ప్రబోధానందస్వామి వారి అధ్యక్షతను శంకరజయంతి జరిగినది ఉదయము సంపూర్ణ గీతాపారాయణము జరిపిరి. సాయంకాలము జరిగిన సభలో పెనుమత్స సత్యనారాయణరాజు, పోతాప్రగడ శ్రీ రామారావుగార్లు ప్రసంగానంతరము ప్రబోధానందస్వామిగారు శంకరసందేశమును గూర్చి ఉపన్యసించిరి రాత్రి ఊరేగింపుతో కార్యక్రమము ముగిసినది

నర్సారావుపేట

స్థానిక ప్రిన్సిపల్ జిల్లా మునసబు శ్రీ బి కామరాజుపంతులుగారు యిచ్చటనుండి ఏలూరికి బదిలీకాబడిన సందర్భమున ప్లీడర్ల సంఘ సభ్యులు ప్లీడరు గుమాస్తాల సంఘ సభ్యులు, మునసబుకోర్టు గుమాస్తాలు పదిరు కామరాజుగారి గౌరవార్థమై యీ వారమున అల్పాహారవిందులు చేసిరి

కావలి

ఆంధ్ర రాష్ట్ర అరుంధతీయ సంఘ కార్యసభ్య సమావేశము ఈ 9వ ఇచ్చటజి జోసెఫుగారి అధ్యక్షతను జరిగినది పి కలగయ్యగారు ఉపన్యసించుచూ రాబోవు ఎన్నికలలో తమ సంఘీయులకు హెచ్చు ప్రాతినిధ్యము లభించుటకుగాను కృషి చేయవలెనని తమ సంఘీయుడైన కే దేవసహాయముగారు రాష్ట్రకాంగ్రెసు సభ్యుడుగా ఎన్నికైనందుకు వారిని అభినందించిరి

నరసన్నపేట

స్థానిక బోర్డు హైస్కూలు పూర్వవిద్యార్థులు ఈ 8 వ ప్రధానోపాధ్యాయుడుచొప్పల్లి జగన్నాథస్వామిగారి అధ్యక్షతను సమావేశమై జి ఎల్ నాయుడు టి వి కుమారస్వామి వాపా సుబ్రమణ్యశాస్త్రి భాస్కరరావుగార్లు పూర్వ విద్యార్థిసంఘ స్థాపనావశ్యకతనుగూర్చి ఉపన్యసించిరి పూర్వ విద్యార్థి సంఘ కార్యవర్గమును ఎన్నుకొనిరి

శ్రీకాకుళం

స్థానిక పురపాలకోన్నత పాఠశాల ఉపాధ్యాయుల సహకారసంఘ సర్వసభ్య సమావేశము బారు రామదాసుగారి అధ్యక్షతను ఈ 6 వ జరిగినది బారు రామదాసు, బలివాడ సూర్యనారాయణరావు, వాపా కృష్ణమూర్తి, దివాకర్ల నీలకంఠం జి వీరయ్యశాస్త్రిగార్లు పైకలెక్టర్లుగా ఎన్నికైరి

బత్తిలిపౌరులు శ్రీకాకుళం బల్లాబోర్డు అధ్యక్షుడు రొక్కం లక్ష్మీనరసింహంగారిని ఈ 6 వ సన్మానించిరి ఈ యూరిలో 40 వేల వ్యయముతో స్థానికమైన మాధ్యమిక పాఠశాలను ఉన్నతి పాఠశాలగా చేయమనియుశాశ్వతవైద్యశాలను నెలకొల్పమనియు యీ గ్రామప్రజలు కోరిరి సాధ్యమైనంత వరకు అట్టివి జరిపించగలమని లక్ష్మీనరసింహంగారు చెప్పిరి సభకు గరిమెళ్ల కుమారస్వామిగారు అధ్యక్షతి వహించిరి అల్పాహారవిందు జరిగెను

Edited Print d & Published by
S Sambh Prasad at the Andhra Patrika
Press, No 7 Thambu Cheety St, Madras

భట్టిప్రోలు

ఈపట్టణ జాతీయ చేనేత కాంగ్రెసు కార్యాలయమును మంతెన వెంకటరాజుగారు ఈ 6 వ తేదీచిరి జేనేని పైంచయ్యగారు సభకు ప్రతిష్ఠ గావించిరి మధ్యాహ్నము రేపల్లెతాలూకా జాతీయ చేనేత కాంగ్రెసు సేవకుల సమావేశము వున్నవ చి పయ్యగారి అధ్యక్షతను జరిగినది వెంకట్రాజుగారు సభను ప్రారంభించిరి ఆంధ్రరాష్ట్ర జాతీయ చేనేత కాంగ్రెసు కార్యదర్శి జి కోటయ్యగారు తమ సంస్థ స్థాపనోద్దేశములను వివరించిరి గోలి సుందర్బంగారు నూలు కొరతకు కారణములు చెప్పిరి మదుల వెంకటగిరిరావుగారు అతిథులకు తేనీటివిందు చేసిరి

చేనేత పారిశ్రామికులకు నూలు, 16 బొన్నుల రేషన్లు మొదలగునవి యిప్పించుమని ప్రభుత్వమును కోరుచూ కొన్ని తీర్మానములు చేసిరి జి కోటయ్య గోలి సుందర్బంగం, చేబ్రోలు సుబ్బారావు, కొండా వెంకటరెడ్డి, తిరువీధుల లోకవాధం ప్రభృతులు సాయంకాలము అద్దేపల్లికి వెళ్ళి స్థానిక చేనేత కార్మికులను కలుసుకొనిరి

రేపల్లెతాలూకా రజకజనమహాసభ ఈ 6 వ ఇచ్చట జరిగినది రజకులకు వారివృత్తిలో వుండవలసిన వసతులను గూర్చి వేమవరపు వెంకటేశ్వర్లు, గోవాడ గణేశ్వరరావు, వాయిబ్రాహ్మణ సంఘ కార్యదర్శి శేషయ్య, ఆళ్ళ రామకోటయ్య, వాగూరు పాపయ్యగార్లు వుపన్యసించిరి సాయంకాలము ఊరేగింపు జరిగిన తరువాతి సైవారపు రామయ్యగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగినది వాగళ్ళ శివరామకృష్ణయ్యగారు సభను ప్రారంభించిరి పగడాల లక్ష్మయ్యగారు రజకసంఘమువారి కనీస కోర్కెలను వివరించిరి రజకజన వ్యవసాయ సహకార సంఘమునకు భూములు వచ్చులాగు మంతెన వెంకట్రాజుగారు తాము సహాయము చేసెదమనిరి బాపట్ల వెంకయ్య, వేమవరపు వెంకటేశ్వర్లు పబ్బరల్లీ చేపగార్లు వుపన్యసించిరి పెనుమూడి వెంకటస్వామి, కామరాజుగడ్డ హనుమంతుగార్ల వందనములతో సభ ముగిసెను

కాకరపర్రు

స్థానిక సాహితీసదన సభ్యులు ఈ 8 సమావేశమై "లలితకళాసమితి" నెలకొల్పిరి ప్రయాగ సత్యనారాయణమూర్తిగారు సమితి ప్రారంభోత్సవం జరిపిరి సమావేశమునకు చేకూరి లచ్చిరాజుగారు అధ్యక్షతవహించిరి సమితి అధ్యక్షులుగా జోశ్యుల సూర్యనారాయణమూర్తి కార్యదర్శిగా శంకరప్రసాద్, కార్యవర సభ్యులుగా ప్రయాగ సత్యనారాయణమూర్తి, చేకూరి లచ్చిరాజు, పెన్మత్స సత్యనారాయణరాజు, వెంపరాల శ్రీరామమూర్తిగారలు ఎన్నికైరి

పెన్మత్స సత్యనారాయణరాజుగారి వందనములతో సమావేశము ముగిసెను. రాత్రి సమితి సభ్యులకు శ్రీ ప్రయాగ సత్యనారాయణమూర్తిగారు విందుచేసిరి.

తణుకు

పశ్చిమ గోదావరిజిల్లా సోషలిస్టు పార్టీ సర్వసభ్య సమావేశము ఈ 6 వ ఇచ్చట కె ఎస్ తిలక్‌గారి అధ్యక్షతను జరిగినది జిల్లా సోషలిస్టు పార్టీ కార్యదర్శి పదవికి ఈరంకి నారాయణమూర్తిగారు తిరిగి ఎన్నికైరి. ఎన్నికల బోర్డు అధ్యక్షుడు మద్దూరి అన్నపూర్ణయ్యగారు రాసున్న ఎన్నికలలో జిల్లాలలో హెచ్చుస్థానములకు సోషలిస్టు పార్టీ పోటీచేయ నిర్ణయించుకొనినదని సర్వసభ్య సమావేశములో నిర్ణయీకరించిరి కాని ఏ ఏ స్థానములకు అభ్యర్థులను నిలుపుదురో వెల్లడి చేయలేదు సాయంకాలం వారణాసి విశ్వేశ్వరరావుగారి అధ్యక్షతను పట్టణ మేధావుల సమావేశం జరిగినది

ఏలూరు

ఇచ్చట ఈ 9 వ పరాలశెట్టి జేమేంద్రుడుగారి యింట పరాలశెట్టి జార్జిగారి అధ్యక్షతను పశ్చిమ గోదావరిజిల్లా హరిజనవాయకులు సమావేశమైరి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డుకు ఎన్నికైనవారిలో హరిజన సభ్యుడు లేకపోవుటను వీరు విమర్శించిరి

నిడదవోలు

ఈ తాలూకా పోషలిస్టుపార్టీ అధ్వర్యమున అట్లపాడులో ఈ 8 వ బహిరంగసభ జరిగినది ఖండవిల్లి కామ్యాల్ సుందర్బంగంగారు అధ్యక్షత వహించిరి గ్రామ పోషలిస్టు సంఘము ఏర్పాటుచేసిరి ఎ సత్యనారాయణగారు కార్యదర్శిగాను, తిరుమల్లా మునీశ్వరుడు పబ్లిసిటి సుబ్బారావు ఎస్ నారాయణస్వామిగార్లు సభ్యులుగాను ఎన్నికైరి

పార్వతీపురం

పండితనోముల అప్పారావుగారు ఇటీవల ఈవూరిలో శ్రీ తులసీరామాయణ పురాణ కాలక్షేపము శ్రీ సీతాకల్యాణ మహోత్సవములు జరిపించిరి అప్పారావుగారిని ఏనుగ అంబారిపై వూరేగించిరి

అనకాపల్లి

ఈ 7 వ ఇచ్చట వి విమ రమణగారి అధ్యక్షతను కొందరు కాంగ్రెసువాదులు సమావేశమైరి రమణగారు వారితోపాటు 4 గురు తమ కాంగ్రెసు సభ్యత్వములకు రాజీనామా లిచ్చిరి

వడ్డూరు

ఈ గ్రామంలో ఇటీవల యెర్రమల్లి వరసింహారావుగారి అధ్యక్షతను జరిగిన సోషలిస్టు పార్టీ బహిరంగసభలో మద్దూరి అన్నపూర్ణయ్యగారు ప్రసంగించిరి పెనుమత్స రామరాజుగారు వందనములు అర్పించిరి

విజయనగరం

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా ఎన్నికయిన పసుమర్తి వీరభద్ర స్వామిగారు గౌరవార్థము కన్యకా పరమేశ్వరీ స్కూలువారు ఈ 8 వ ఒకసభ జరిపి సన్మాన పత్రం సమర్పించిరి

స్థానిక ప్రేమ సమాజం కార్యవర్గ సభ్యులు ఈ 8 వ ఇచ్చ శ్రీరామమూర్తిగారి అధ్యక్షతను సమావేశమైరి కార్యదర్శి అంట్లాకుల గోపాలంగారు వార్షికనివేదిక చదివిరి ఈ నెలాఖరున జరుగనున్న ప్రేమసమాజ వార్షికోత్సవ ప్రారంభకులుగా కల్లూరిసుబ్బారావుగారినీ సభాధ్యక్షులుగా ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు నీలం సంజీవరెడ్డిగారినీ ఆహ్వానింపవ తీర్మానించిరి ప్రత్యేక ఆహ్వానంపై పసులు రి వీరభద్ర స్వామిగారు సమావేశమునకు హాజరైరి

క్రీడారంగం

నేషనల్ హాకీ ఛాంపియన్ షిప్
ఢిల్లీతో ఫైనల్‌లో మైసూరు గెలుపు

మద్రాసు, మే 18 గత సాయంకాలం చేపాక్‌లో జరిగిన నేషనల్ హాకీఛాంపియన్ షిప్ మొదటి రౌండు ఆటలో మైసూరు జట్టు ఢిల్లీ జట్టును ఓడించారు మైసూరు జట్టు మూడుగోల్సు ఢిల్లీజట్టు ఒక గోలుచేశారు ఈ రెండు జట్టులకు మొదట జరిగిన ఆట 'డ్రా' అయింది

మొదటి రౌండులో గెలుపొందినపై మైసూరు జట్టుకు ఈ సాయంకాలం ఆట జరుగుతుంది

నిన్నటి ఆట మొదటినుండి చివరివరకు బాగా పడచినది ఉభయ పక్షాలలోని ఫార్వర్డ్సు అని మహావేగంతో ఒండొరుల గోల్సుపై దాడిచేశారు మైసూరు ఫార్వర్డ్సు, ముఖ్యంగా కోదండపాణి ప్రతి అవకాశాన్ని చక్కగా వినియోగించుకుని, తిమ పక్షానికి విజయం చేకూర్చిపెట్టారు మైసూరుబాక్స్ ఆటవారి విజయానికి తోడ్పడినది బిరామసమయానికి ముందునాటే మైసూరు జట్టు మూడు గోల్సు చేయడం జరిగినది

తూర్పు పంజాబు, భోపాల్ జట్టులరాక

మద్రాసు మే 18 : నేషనల్ ఛాంపియన్ షిప్ టూర్నమెంటులో పాల్గొనే తూర్పు పంజాబు భోపాల్ జట్టులు గతిసాయంకాలం గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లో ఇక్కడికి చేరుకున్నారు

ఆదోనిలో ఫుట్‌బాల్ టూర్నమెంటు

ఆదోని మే 14 ఇచ్చట గతివారము నుండి శ్రీ వెంకోబణ్ణగారి స్మారక ఫుట్‌బాలు పోటీలు జరుగుచున్నవి ఇందులో బెంగళూరు, బళ్లారి, మద్రాసు, ప్రాంతముల వారు పాల్గొనుచున్నారు

రేడియో

మే 20 ఆదివారం

విజయవాడ

ఉ 7 0 తెలుగున వా॥ 7 15 మద్రాసు (ఎ) వరె 7—30 మద్రాసు (ఎ) వరె 8 0 ఆ గ్రమున వా మ 1 0 మద్రాసు (బి) వరె 1 30 అంగమున వా॥ 1 40 హిందీలో వా॥ 1 50 తెలుగున వా॥ 4 0 కొమ్మరిలు బాలాత్రిపురి నాటక బాల మరదలు పాట వందేహాలా సమాధానాలు తపాలవి చిలకపలుకులు, సెలవు.

సా 5 30 షేక్‌హాప్పేన్ క్లారినెట్ 6 0 ఆ గ్రమున వా 6 10 సాంఘిక ప్రకటనలు వాతావరణము 6 20 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా 6 30 గ్రామసుల కార్యక్రమం పాపకారు రికారు తో భక్తిపరకక 7 0 తెలుగున వా 7 15 గ్రామసుల కార్యక్రమ పాపకారు (రెండవభాగం) 7 30 షేక్‌హాప్పేన్ క్లారినెట్ 7—45 కొన్ని ప్రత్యేక గ్ర కమలు ఆరిసాటిక్స్ పాంటిక్స్ ప్రవ గమ వ టు శ్రీనివాసరావు 8—0 మహావారి వెంకటప్పయ్యగారి వి శేషపుల వయొలిన్ విలన పూరి సుబ్రహ్మణ్యస్వామి మృ దగ 9 0 అమ్మమ వా॥ 9 15 కథక 9 30 ముగి పు

మద్రాసు (ఎ)

ఉ 7—0 స్వాగతము 7 15 తమిళమున వా॥ 7—30 ఉదయగానము (బి) 8 0 ఆ గమున వా

మ॥ 1 0 పి ఎల్ నరసింహారెడ్డి ఎ బి ఆర్ ఆర్కెస్ట్రా వారి 1 30 ఆ గ్రమున వా 1 40 హిందీలో వా॥ 1-50 తుంబురు సంగీతము (బి) ఎం కె భాగవతార్ భాగవతర్ పి నాగయ్య మధ్యే యా 2—0 తమిళమున వా 2 10 గానము జరి (బి) 2 30 తిరువిసలి, 3—0 తిరైయూర్ రాజగోపాలర్క ఎ మృత్యుంజయ వయొలిన్ ఎస్ పి ఎస్ నారాయణన్ మృదంగ 4 0 వరవర మలయాళమున స్కెచ్ 4—15 మృత్యుకుంజ కన్నడమున మూవకము. 4 30 పాశ్చాత్య సంగీతం (బి)

సా 5 30 తిరువాడి ఎస్ కృష్ణమూర్తి 6 0 అంగ్రమున వా 6 10 సాంఘిక ప్రకటనలు వాతావరణము (ఆ మనున) 6—15 పి ఎల్ రాజంక్మ 6—45 వి వి కృష్ణమూర్తి. 7—15 తమిళమున వా 7 30 గీతము జరి (బి) కోట చంద్రశేఖర్ జేకమార్ మగ్గురూ 7 45 మదరాసు (బి) వరె 9—0 అంగ్రమున వా 9 15 దివాకాహుకున్ నాట్ ఎస్కెస్—నాటక రచన నిర్వహణ—హరీ ద్రనాథ్ చట్టోపాధ్యాయ 9—35 వేణువు విద్యా సుడు 9—45 పాశ్చాత్యసంగీత (బి) 10 30 ముగి పు

మద్రాసు (బి)

ఉ 7 0 తెలుగున వా 7 15 ఉదయ గానము (బి) వి జాపూర్ శ్రీనారాయణయ్యర్ పి వి కథకవన 7 30 సింధు కార్యక్రమము (తమిళమున) 8—0 మద్రాసు (ఎ) వరె..

మ 1 0 మదరాసు (ఎ) వరె 1—40 పిలి వ గీత (బి) టి ఆర్ మహాలింగ ఎస్ పి వన కర్నాటకం కంజీర మామూర్ 1—50 తెలుగున వా॥ 2—0 వీణ విలయవిద్యా సుడు 2—15 ఆట విదుషి నిర్వహణ వ్యవక్త కాపువరావు పిలువుపాట ఉత్తరాన వి తెనాలి రామకృష్ణ నాటక మరికి మామయ్యతో నివిషారు అవీ ఇవీ పోరామా పాట 3—0 మదరాసు (ఎ) వరె

సా 5—30 మదరాసు (ఎ) వరె 6—15 పాయ సంగీతం (బి) 6—30 గ్రామసుల కార్యక్రమం పాపకారు రికారుంలో కథ (బి) 7—0 తెలుగున వా 7—15 గ్రామసుల కార్యక్రమము పాపకారు (రెండవ భాగం) 7—30 మదరాసు (ఎ) వరె 7—45 పి ఆర్ వర్ర 8—15 వరూర్ ఎ సు దర అయ్యర్ వయొలిన్ 9—0 మదరాసు (ఎ) వరె 9—45 శ్రోతల కోరికపాటలు (బి) 10—30 ముగింపు

హైద్రాబాద్

ఉ 7—0 తెలుగున వా॥ 7—15 వేదకార్యక్రమ సమీక (హిందీలో) 7—20 శాస్త్రీయ గీత 8—0 ఆ మున వా 8—15 గీతాపఠ ఆకాశ్వ సుబ్రహ్మణ్యం 8—30 శాస్త్రీయ వ గీత పి నారాయణరావు 8—50 దాద్రా కవయూశాల్ 9—0 ఉదూలో వా 9—15 వా వినోద 9—45 స్త్రీ వ సాం

మ॥ 12 30 అవ ద హరి (బి) 12—50 మహారా స్త్రీ మున వా 1—0 ఆలో బన్సో పి కార్యక్రమము 1—30 అంగమున వా॥ 1—40 కారావళ (బి) 1—50 తెలుగున వా

సా 5—30 మహారాష్ట్రమున కార్యక్రమము 6—0 ఆ గ మున వా 6—10 సాంఘిక ప్రకటనలు 6—20 పాప్యులర్ మ్యూజిక్ కాపర్ మల్లావా 6—35 ఆన్ కా వత్రమిలా ప్రోతం ఉత్తరా కు జవాబులు 6—45 గ్రామసీమ 7—0 తెలుగున వా 7—15 గ్రామసీమ 7—45 కన్నడ మునవా 8—0 ఉదూలో వా 8—15 చర్చ విషయములు ప్రజాస్వామ్యములో ఉత్తమ కళాస్వరి పొర్యమా చర్చ పాల్గొనువారు పి వి కేశవేశ్వరరావు టి రామానుజరావు 8 30 మ్యూజిక్ గీత కాపర్ మల్లావా 8—40 శాస్త్రీయ వ గీతం—పి నారాయణరావు 9—0 ఆ గమున వా 9—15 హిందీలో వా॥ 9—30 శాస్త్రీయ సంగీత 10—15 ముగి పు

హైదరాబాదు (ఉస్మాన్‌గంజ్)
మార్కెటు ధరలు

(వనజాదాదుగుబ్బాబుత్సయ్యగారి వె కటేశం)

హైదరాబాదు మే 18 బంగార తు 1 కి 137 వెండి 100 తు 240 0 0

వరి ఒకటి పమువు 91 103 పెసలు 63 64 కందులు 53 55 మినుములు 90—92 ఆముదం 60 ఉలవ 48 49 : కందిపప్పు 68 69 కందిపప్పు సన్నది 66 0 0 పెసరపప్పు 81 8 0—82 మినపపప్పు 119—120 పేడుపెసరపప్పు 130 132 అనుదాలు 120 120 8 0 చింతపండు 38 45 మిర్చి 210—240 తమలపాకులు 73—8—0—74 దనియాలు 16 శేర మజాగు 36 38 ఆవాలు 17 4 0 18 12 0: ఉల్లిగడ్డ పల్లా 1 కి 13 16 8—0.

Write it with
RAMAN INK
RECAL PRODUCTS LTD
P.B.663 MADRAS-14

Perfect
HAIR CARE
with
CASTOROL
కాస్ట్రోల్
శుద్ధిచేసిన ఆముదమునుండి తయారు చేయబడిన మనోహరమగు తల కూడె పెంచుతలను పెంచును
A CALCHEMICO PRODUCT

మద్రాసు అ సు F/149 బ్రాంచ్, మద్రాసు

కాల్గేట్
డెంటల్ క్రీము
దంతక్షయమును పూర్తిగా అపును!

సంతోషముగానున్న ఒక చంటి బిడ్డ యొక్క చిత్రము

గ్లేక్సోతో పోషింపబడు చంటిబిడ్డలు దృఢముగాను ఆరోగ్యకరముగాను చిరునవ్వుతోను ఉందురు ఎందుచేతనంటే గ్లేక్సో ప్రసిద్ధిచెందిన గ్లేక్సో లేబరేటరీచే జాగ్రతతో పరిశుభ్రమైన పాల్లతో తయారుచేయబడిన పాలు ఆహారము ఆరోగ్యకరమైన రక్తమును తయారుచేసేందుకై ఇనుము, ధృఢమైనఅవయవములు మరియు దంతములను నిర్మించుటకై విటమిను డి కలిగియున్నది పేరి ప్రదేశములో పిపాలో నిర్వేటందుకు గ్లేక్సో ప్రత్యేకముగా తగినదనుటందిది గాని పొరబడక డబ్బాలో పీలాచేయు టకుటనే దాని నుంచితనము నిలిచియుండును.

Glaxo
గ్లేక్సో చంటి బిడ్డలకు పాలు ఆహారము
గ్లేక్సో లేబరేటరీస్ (ఇండియా) లిమిటెడ్ బొంబాయి, కలకత్తా మద్రాసు
Copyright LAK. 111

సంపూర్ణయాత్ర
శ్రీ రామాంజనేయ పూర్ణయాత్రా స్పెషల్ ట్రయిన్ సర్వీస్ కంపెనీ
కాకినాడ
9-6-1951 తేదీ ఉదయం
కాకినాడ పోర్టుస్టేషన్ నుండి బయలుదేరును.
సంపూర్ణయాత్రకు 2 పూటలు భోజనముతో సహా రు. 455/-లు
దక్షిణదేశ యాత్రకు రు 175/-లు మాత్రమే
ఉత్తరదేశ యాత్రకు రు 295/-లు మాత్రమే
బయలుదేరు కాలము అతి సమీపములో నున్నందున 4 6 1951 తేదీలోపుగా టిక్కట్టు 1-కి రు. 25/ బ్యాన్సు చెల్లించి సీట్లను కి జర్వు చేయించుకొనుడు పూర్తి వివరములకు:
ఆర్గనైజరు, వి. కొండయ్య, కాకినాడ, తూ గో జిల్లా

మూలవ్యాధి ఆర్సహారి
బిళ్లలు, తైలము, నెత్తురు కడుట, మంట, వాపు తగ్గించి బ్రేగులను విశేషగములను క్రమపరిచును
ప్రతిచోట దొరకును
ఏజంట్లు
ప్రింకో లిమిటెడ్,
కంబుచెట్టివీధి, — మద్రాసు



CT/6
డీలక్స్ మరియు తాకత్
సైకిలు టైర్లనే కొనుడు
ఎక్కువ పొడుపు గూర్చుటలో
మిక్కిలి శ్రేష్ఠమైనవి.
తాకత్
డీలక్స్
గుడ్‌ఇయర్
GOODYEAR
విశాలప్రపంచమందంతటను అధిక ప్రజాదరణము ఉత్తరమైన టైర్లకన్న "గుడ్ ఇయర్" టైర్లపైనే ప్రయాణము పల్చుచున్నది